సంపుటము III
నెం. 8

9 మార్చి, 1989
గురువారము
(శక సం. ౧౯౧౦ ఫాల్గుణం ౧౮)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయసూచిక

పేజి నెం.

1. ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు. .. 368

2. సభా కార్యక్రమము. .. 406

3. రూలు—304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు :

(1) ప్రకాశం, గుంటూరు జిల్లాలలో చేనేత పనివారి ఆత్మహత్యల గూర్చి, చేనేత రంగంలో సంక్షోభం గూర్చి .. 417

(2) నెల్లూరు జిల్లాలోని వర్షాభావ పరిస్థితులను గురించి. .. 462

1988–89 సంవత్సరమునకు బడ్జెటు :

గ్రాంట్ల కొరకు అభ్యర్థన.

అభ్యర్థన నెం. XX – వైద్య, ఆరోగ్య సర్వీసుల క్రింద. .. 464

(ఆమోదింపబడినది.)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే శాసన సభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1990

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ [illegible]. నారాయణరావు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎ. వి. సూర్యనారాయణ రాజు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | | శ్రీ కె. సత్యనారాయణ |
| | | శ్రీమతి ఎ. భానుమతి |
| | | శ్రీ కె. సుబ్బారెడ్డి |
| | | శ్రీ డి. శ్రీపాదరావు |
| | | డా॥ ఎన్. జనార్ధన్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎ. వి. జి. కృష్ణమూర్తి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | | శ్రీ వి.వి.కె.ఎల్.ఎన్.వి. రాఘవశర్మ |
| | | శ్రీ కె. ఆర్. గోపాల్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. మురళీధర రావు |
| | | శ్రీ వి.వి. భాస్కరరావు |
| | | శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి |
| | | శ్రీ వి. కె. రామారావు |
| | | శ్రీమతి ఎస్. జి. సుమిత్రాబాయి |
| | | శ్రీ ఎ. ఈశ్వరశాస్త్రి |
| | | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| ..ఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం. హెచ్. కేశవరావు. |

అటువంటివి సప్లయి చేసి, వీటితో ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ చేసి ఎందుకు ప్రాణాల జీవితాలతో చెలగాటమాడుతారు? కనుక మొత్తం హాస్పిటల్స్‌లో ఏ విధమైన పరిస్థితులున్నాయనేది ఎంక్వయిరీ చేసేందుకు హౌస్ కమిటీ వేయాలి. అట్లాగే ఆయుర్వేద డాక్టర్లను రెగ్యులరైజ్ చెయ్యాలి. థైరాయిడ్ సిస్ట్ కోసం మంత్రులు కూడా ఫారిన్ కంట్రీస్‌కి వెళ్ళి ఆపరేషన్స్ చేయించుకుంటున్నారు. ఇక్కడ అందుకు కావలసిన ఫెసిలిటీస్, ఎక్స్‌పర్ట్స్ డాక్టర్లు ఉన్నా కూడా ఎందుకు వెడుతున్నారంటే, ఈ రకమైన సబ్‌స్టాండర్డు ఇన్‌స్ట్రుమెంట్స్‌తో ఆపరేషన్లు చేయించుకుంటే ప్రాణాలకు ముప్పు వస్తుందేమోననే భయంతోనే మంత్రులు విదేశాలకు వెడుతున్నారు. గత మంత్రి నరసింహులుగారు కూడా ఫారిన్ వెళ్ళి ఆపరేషన్ చేయించుకున్నారు. మన మీద మనకే నమ్మకం లేని దుస్థితి ఉంది. దీని వల్ల రు. 1 లక్ష ఎక్స్‌చెకర్ మీద భారం పడిందని మనవి చేస్తున్నాను. తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, సమయం లేనందున ముఖ్యమైన విషయాను కూడా చెప్పలేకపోతున్నాను.

شری محمد امان اللہ خان :— جناب اسپیکر صاحب آج جو میڈیکل بجٹ پیش کیا گیا ہے ہمارے بچپن میں یہ پڑھتے آئے ہیں کہ تندرستی ہزار نعمت ہے ۔ بہر حال تلگو دیشم کی حکومت ۱۹۸۳ء سے ہمیشہ ہی سے یہ وعدے کرتے رہی ہے ۔ آندھرا پردیش کے ٦ کروڑ عوام کی فلاح و بہبود کے تعلق سے حکومت کیا کر رہی ہے ۔ میڈیکل اینڈ ہیلت کو دیکھیں تو معلوم ہوتا

-40 గం. మ. ہے کہ کئی دواخانے کھل گئے ہیں ۔ اس کا مطلب یہ ہے کہ گورنمنٹ کے جتنے بھی دواخانے ہیں وہ بہت ہی خستہ حالت میں ہیں وہاں پر کوئی دوائیاں نہیں مل رہی ہیں ۔ جب ایک غریب آدمی اپنی جان بچانے کیلئے سرکاری دواخانہ کو جاتا ہے تو وہاں پر اسے کوئی دوائیاں نہیں مل رہی ہیں ۔ وہ مجبور ہو کر خانگی نرسنگ ہوم میں شریک ہوتا ہے ۔ پرائمری ہیلت دیہاتوں، قصبات اور منڈلس میں اور شہر حیدرآباد میں جتنے بھی بڑے بڑے دواخانے ہیں ان کی حالت بالکل خستہ ہوگئی ہے ۔ وہاں پر معمولی معمولی دوائیاں بھی نہیں مل رہی ہیں ۔ عثمانیہ ہاسپٹل شہر حیدرآباد میں ایک بہت ہی بڑا دواخانہ ہے اس میں تقریباً ۲۰۰ بستر کی گنجائش ہے ۔ اس دواخانے کے تعلق سے سیول سرجن اسوسیشن کے گوپال راو صاحب نے ۱۹۸۸ء کانفرنس میں ایک

بیان دیا ۔ یہ ایک شرمناک بات ھے ۔ انھوں نے اپنی سلازمت یا ڈاکٹرس کے تنخواھوں کے تعلق سے نہیں کہا بلکہ دواخانے کے اندر جو بھی آلات او ضروریات کی چیزیں نہیں ھیں اسکے تعلق سے کہا ھے ۔ عثمانیہ ھاسپٹل او نظامیہ میڈیکل انسٹیٹیوٹ کا کیا حال ھے ۔ غریب لوگ دوائیوں کیلئے ترس رھے ھیں ۔ عثمانیہ دواخانہ میں جاکر دیکھیں تو معلوم ھوگا کہ وھاں پر ایکسرے پلیٹس بھی نہیں ھیں غریب لوگوں کو ایکسرے باھر لینے کیلئے کہا جاتا ھے دواخانہ میں کارڈیالوجی اور یوریالوجی سب ھی خستہ حالت میں ھیں ۔ ڈیالیسس کیلئے بھی غریب لوگ جتنے بھی شریک ھوتے ھیں وہ موت کے قریب آتے ھیں ۔ اے ایم سی وارڈ میں جتنے بھی لوگ شریک ھوتے ھیں ان لوگوں کیلئے معمولی معمولی گولیاں نہیں دی جاتی ھیں ۔ وھاں پر سوئی ، گلوکوس کے باٹل تک فراھم نہیں کیا جاتا ۔ یہاں تک کہ کاٹن بھی باھر سے لانے کیلئے ڈاکٹرس لکھتے ھیں ۔ وہ لوگ اپنے بیماروں کی جان بچانے کی خاطر رات کے ۲ بجے میڈیکل شاپ کو جاتے ھیں دل کے مریضوں کیلئے بھی دوائیاں نہیں دی جارھی ھیں ۔ وہ غریب لوگ اپنے پاس پیسے رکھنے کے بعد بھی کئی لوگوں کی موت واقع ھورھی ھے ۔ دوسری طرف شہر حیدرآباد کا سب سے بڑا فیور ھاسپٹل ھے اسکے اندر گھرسیوں میں بھی ڈاکٹرس کام کر رھے ھیں وھاں پر کوئی بلڈنگ ، لیباریٹوری اور ٹکنیکل کیلئے نہیں ھے ۔ جو لوگ اس دواخانے میں شریک ھوتے ھیں اکثر قئے اور پاخانے لگنے کی وجہہ سے آکر شریک ھوتے ھیں ۔ وھاں پر انتہائی بد بو رھتی ھے ۔ اسکے باوجور ڈاکٹرس اور کلاس فورتھ کام انتہائی اچھی طرح سے انجام دیتے ھیں ۔ لیکن جو لوگ بیمار کے ساتھ آتے ھیں وہ لوگ بیمار پڑ جاتے ھیں ۔ آندھرا پردیش میں یہ سب سے بڑا دواخانہ ھے جو شہر حیدرآباد میں ھے ۔ یہاں پر رشوت بہت چل رھی ھے یہاں پر جتنے بھی مشین آئے ھیں اسکا کوئی حساب کتاب نہیں ھے ۔ جو لوگ یہاں پر شریک ھوتے ھیں وہ لوگ بہت ھی پریشان ھوتے ھیں ۔ تلگودیشم حکومت اپنے بجٹ میں یہ بتاتی ھے کہ ۹ ھاسپٹل ھیں ۔ ۹ میڈیکل کالجس ھیں لیکن تلگودیشم حکومت کو یہ جاننا چاھئے کہ یہاں پر ایک دکن میڈیکل کالج ھے جو عثمانیہ یونیورسٹی سے افیلیشن کیا ھوا ھے اسکے باوجود تلگودیشم حکومت دکن میڈیکل کالج کے خلاف ھائی کورٹ گئی وھاں پر مقدمہ ھارنے کے بعد اسی کالج کے خلاف سپریم کورٹ میں مرافعہ کیا ۔ آندھرا پردیش کے لڑکے میڈیکل کیلئے دوسری ریاست جیسے کرناٹک اور مہاراشٹرا جارھے ھیں ۔ وھاں پر کئی ھزار روپئے ڈونیشن دے رھے ھیں ۔ میں یہ کہونگا کہ گورنمنٹ

کو چاہئیے جو مقدمہ دکن میڈیکل کالج کے خلاف ڈالی ہے وہ واپس لینا چاہئیے اور اس کالج کو ایک مسلمہ حیثیت سے قبول کرنا چاہئیے - نظام انسٹیٹیوٹ آف میڈیکل میں گرین کارڈ رکھنے والے لوگوں کا مفت علاج کیاجاتا ہے میں چیالنج کے ساتھ کہتا ہوں کہ گرین کارڈ رکھنے والوں کو بھی دوائیاں نہیں دیجارھی ہیں - ان لوگوں کو دباؤ ڈالکر دوسرے دواخانوں کو منتقل کردیاجاتا ہے - اس ہاسپٹل میں جو اوپن ہارٹ سرجری کیلئیے شریک ہوتا ہے اسے تقریباً ۱۵ ہزار، ۲۰ ہزار روپیہ کا بل دیا جاتا ہے - میں کہونگا کہ نظام میڈیکل سائنسس جو ہاسپٹل ہے غریب عوام کیلئیے کھلا چھوڑ دینا چاہئیے - انڈین میڈیسن میں ہومیوپیتھک، آیور ویدک اور یونانی ہے - چارمینار دواخانہ جو ۲۰۰ سال قبل قائم کیا گیا تھا اس دواخانے سے آندھرا پردیش کے عوام بخوبی واقف ہیں چارمینار یونانی دواخانہ میں ایک شاخ آیور ویدک بھی رکھی گئی ہے - لیکن وہ اب تین چوتھائی حصہ پر قبضہ کرلی ہے - یونانی اور آیور ویدک فارمسس کو کلب کردیا گیا ہے - یونانی دوائیوں کیلئیے برابر بجٹ نہیں دیا جا رہا ہے - میں مسٹر اسپیکر صاحب آپکی توسط سے منسٹر صاحب کو توجہہ دلانا چاہتا ہوں کہ ایلو پیتھک ترقی کر رہی ہے لیکن اسکے باوجود اسکی جو بھی گولی کھاتے ہیں اسکا اثر دوسری چیز پر ہوتا ہے - جیسے اگر گیاس کی گولی کھائے تو ہارٹ پر اثر پڑتا ہے لیکن یہ جو یونانی دوائیاں ہیں یہ گولیاں کھانے پر دوسرے اور کوئی چیز پر اثر نہیں پڑتا ہے - آپ آیور ویدک کو ترقی دیجئیے ہمیں کوئی اعتراض نہیں ہے لیکن اسکے ساتھ ساتھ یونانی کو بھی ترقی دیں - آیور ویدک کے جو ڈاکٹرس ہیں ان لوگوں کو گزیٹیڈ گریڈ دیا گیا ہے لیکن یونانی کے جو ڈاکٹرس بی یو ایم یس ہیں ان لوگوں کو گزیٹیڈ گریڈ نہیں دیا گیا - پوسٹ گریجویشن کیلئیے جو انٹرنس امتحان رکھا گیا اسمیں یونانی کیلئیے بہت ہی سختیاں رکھی گئی ہیں - میڈیکل کیلئیے جو بجٹ رکھا گیا ہے سب ہاسپٹلس کو برابر برابر تقسیم کیاجانا چاہئیے - کمرشیل کامپلکس کیلئیے ۳۶ کروڑ روپیہ بجٹ میں رکھا گیا ہے - ملک پیٹھ دواخانہ اور گولکنڈہ دواخانہ کو ایک کمرشیل بنایا جارہاہے حالانکہ یہ دواخانے سرکاری ہیں - آندھرا پردیش میں کتنے سرکاری دوخانے خستہ حالت میں ہیں - فیور ہاسپٹل کے جھونپڑیوں میں مریضوں کا علاج کیا جا رہا ہے - عثمانیہ دواخانہ میں لوگ آندھرا پردیش سے ہی نہیں بلکہ کرناٹک اور مہا راشٹرا سے بھی لوگ آتے ہیں - ان دواخانوں میں دوائیاں نہیں مل رہی ہیں - گورنمنٹ کو چاہئیے کہ ان سب چیزوں کو مد نظر رکھتے ہوئے اسکی ترقی کیلئیے سوچنے اور دکن میڈیکل کالج پر جو مقدمہ ڈالا گیا ہے وہ واپس لے لیں - میں آپکا شکریہ ادا کرتا ہوں آپ نے مجھے جو موقع دیا -

గ్రాంట్ల కొరకు అభ్యర్థన.
(ఆమోదింపబడినది).

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఈ వైద్య శాఖ డిమాండు మీద మాట్లాడేముందు మనకు ప్రధానంగా కంటికి కనపడేది డబ్బు కొరత. ఈ పెద్ద డబ్బు ఆరోగ్య శాఖకు వర్తిస్తుంది. గవర్నమెంటు తన విధానంలో పెద్ద మార్పు చేసుకొని, దీనికి పెద్ద ఎత్తున కేటాయిస్తే తప్ప, ఏ సూచనలు చేసినా, ఏమి మాట్లాడినా అంతా నిష్ప్రయోజనం. కనుక ఫండమెంటల్ పాయింట్ ఏమిటంటే కనీసం ఇక్కడున్న నిధులలో నాల్గవ వంతు అయినా ఎక్కువ పెంచాలి. రెట్టింపు చేయకపోయినా ఫర్వాలేదు. ఆ నిర్ణయం ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా రెండు విషయాలు మనం జాగ్రత్త తీసుకోవాలి. ఒకటి జబ్బుల విషయంలో. రెండు మందుల విషయంలో. జబ్బులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల విషయంలో ప్రజలను బాగా ఎడ్యుకేట్ చేయాలి. జబ్బులు వచ్చిన తరువాత నయంచేసే ఏర్పాట్లు చేయాలి. జబ్బు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, ఆరోగ్య సూత్రాలు ప్రజలలో పెద్ద ఎత్తున ఎడ్యుకేట్ చేసే బాధ్యత ఆరోగ్యశాఖ వహించవలసి ఉంటుంది. దీనికి గాను చిన్న చిన్న కరపత్రాలు చిన్న పుస్తకాలు — తక్కువ ఖర్చుతో — రంగుల బొమ్మలు లేకపోయినా ఫర్వాలేదు. ఫేమిలీ ప్లానింగ్‌కు కుష్టు రోగాలకు ఏ విధంగా ప్రచారంగా చేస్తున్నారో ఆ విధంగా గ్రామ సీమలలో మామూలుగా వచ్చే జబ్బుల గురించి గ్రామ సభలు జరుగుతుంటే వాటిలో మాట్లాడడం, కరపత్రాలు పంచడం ద్వారా ప్రజలను ఎడ్యుకేట్ చేయడం చాలా ముఖ్యం. అక్కడ కూడా కీలకమైన సమస్య వస్తుంది. అది పౌష్టికాహారం లాంటి మౌలిక సమస్య. దానికి మనం ఏమీ చేయలేము. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత మండల్ స్థాయిలో ఒకటి కన్నా ఎక్కువ హాస్పిటల్స్ పెట్టినందుకు అభినందనీయులే. కానీ వాటిలో డాక్టర్లు లేరు. స్వీపరు లేడు. మందులు లేవు. వీటిని గురించి ఎట్లా? తగిన ఏర్పాట్లు చేయకపోతే చివరకు మనం పెట్టిన హాస్పిటల్స్ మీద ఉన్న మంచి అభిప్రాయం ఏవిధంగా కలిగిందో అది కొద్ది రోజులలో ఈ దవాఖానా ఉండి ఎందుకు? లేక ఎందుకు అని ప్రజలలో వ్యతిరేక భావం పెరుగుతుంది. డెయిలీ వేజెస్‌లో పని నిస్తున్న ఆయుర్వేద, అలోపతి డాక్టర్లను పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు పోయి వచ్చేటట్లు కాకుండా ఇప్పుడున్నటువంటి వాళ్ళను రెగ్యులరైజ్ చేసే చర్యలను తీసుకోవాలని కోరుతున్నాను. మనకున్నటువంటి హాస్పిటల్స్ తాలూకా హెడ్ క్వార్టర్సులో, జిల్లాలో కానీ, పట్టణాలలో గానీ పేషెంట్స్ రద్దీ బాగా పెరిగి పోయింది. ఒక్క డాక్టరు తన శక్తికి మించిన పని భారం ఎదుర్కొంటున్నాడు. ఇన్ పేషెంట్సుకు తోటు పేషెంట్సుకు ఇప్పుడున్న డాక్టర్ల సంఖ్య సరిపోదు. నిర్ణయించిన లక్ష్యాల మేరకు డాక్టర్ల సంఖ్య పెరగ లేదు. ఇంతకు ముందు గౌరవ సభ్యులు చాలా మంది చెప్పినట్లు హాస్పటల్స్‌లో మందుల కొరత చాలా తీవ్రంగా ఉంది. బిల్లులు ఎందుకు పెరగాయంటే, బాకీ న్నాయని చెప్పిన దాని మీద ఎక్కువ ఖర్చు చేసారని అన్నారు. మీరు చెప్పిన దాని కన్నా ఎక్కువ చేసిన ఉదంతాలు ఉంటే ఉండవచ్చు. కమీషన్ కోసం కక్కుర్తి పడి చేయవచ్చు. అటువంటి లోపాలు

అరికట్టండి. ప్రధానంగా మనం ఇస్తున్నది ఏ మూలకూ సరిపోవడం లేదు, కట్టు కట్టడానికి గుడ్డ, స్పిరిట్, దూది కూడా కొని తెచ్చుకోమంటే ఏముంది! అవన్నీ దృష్టిలో పెట్టుకొని వాటి అవసరాలను తీర్చడానికి నిధులను పెంచాలి, పొదుపు పేరుతో హాస్పిటల్స్‌లో ఏ విధంగా అయితే డబ్బు ఖర్చు కాకుండా అవుతున్నారో ఇది చాలా అన్యాయం. పేషెంట్లకు అన్నం పెట్టే దగ్గర కూడా ఆకు పచ్చ కార్డు ఉంటే పెడతామంటున్నారు. పచ్చ కార్డు ఉన్నవాడు ఆ అన్నం పెట్టినా తినడు. పేదవాళ్లకు ఫ్రీగా ఇవ్వండి. ఆకు పచ్చ కార్డు సిస్టం ఎత్తివేయండి ఇదివరకున్న పద్ధతినే కొనసాగించండి.

నిజాం ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో సామాన్యులకు అక్కడ ఏ విధంగా
6–50 సా. సౌకర్యాలు లేవు. వారికి ప్రవేశం లేదు. పేద వారికి ఉచితంగా ట్రీట్‌మెంట్ చేస్తున్నామనే మాట వట్టి ప్రకటన తప్ప వేరే ఏమి లేదు. ఈ ఆసుపత్రి విషయంలో వాద, వివాదాలు పెట్టుకొనే దానికన్నా గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా ఆసుపత్రి, లేక ఇతర డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రులలో కూడా ఇలాంటి సదుపాయాలు, ఆ సూపర్ స్పెషాలిటీస్ కలుగజేసి పేద వారికి ఉచితంగా వైద్య సహాయం అందేటటు చూడాలి. అటువంటి కేంద్రీకరించి నిధులు కేటాయించాలి. ట్రైబల్ విషయానికి వచ్చేసరికి వారికి వచ్చే జబ్బులు ప్రత్యేకంగా వుంటాయి. వారికి వైద్య సదుపాయం సరిగా లేదు కాబట్టి ట్రైబల్ ఏరియాలలో ఆసుపత్రుల సంఖ్యను, మొబైల్ ఆసుపత్రుల సంఖ్యను ఎక్కువ చేయాలి. అక్కడి వాళ్లలో ఒకరిగా కలిసి మెలసి వుండే కమిటెడ్ ఆఫీసర్లను పంపితే అక్కడ పని జరుగుతుంది. అది చేయాలి. గ్రామ సీమలలో ప్రధానంగా భయంకరంగా ప్రబలుతున్న వ్యాధులు టి.బి. కుష్ఠు, బోదకాలు, మలేరియా మెదడు వాపు వ్యాధి. ఈ జబ్బులు చాలా ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. వీటి నివారణా చర్యలు చేపట్టాలి. ఆయుర్వేద ఆసుపత్రులలోని డాక్టర్లు కానీ, హోమియోపతి డాక్టర్లు కానీ వారిని విచక్షణతో చూస్తున్నారనే భావం రానివిధంగా ప్రభుత్వ విధానాన్ని రూపొందించాలి. బి.ఎస్.సి. నర్సింగ్ ట్రెయినింగ్ లో ఇన్ సర్వీస్ అభ్యర్థులకు ట్రెయినింగ్ యివ్వడానికి ప్రాధాన్యత యివ్వాలి. రాష్ట్ర మొత్తం మీద 8000 నర్సులు వుంటే వాళ్లకు పదే సీట్లు కేటాయిస్తున్నారు. ఇది సరిపోదు. ఈ నిష్పత్తిని పెంచాలి, స్టూడెంట్ నర్సులకు స్టయిఫండ్ 210 రూపాయలు మాత్రమే యిస్తున్నారు. అది సరిపోదు. దయచేసి దానిని కూడా పెంచాలి. సెక్రెటేరియట్ లెవల్‌లో సెక్రటరీ వరకు ఐ.ఎ.ఎస్ ఆఫీసరు ఒక్కరు వుంటే సరిపోతుంది. కానీ జాయింట్ సెక్రటరీలను, డెప్యూటీ సెక్రటరీలను డాక్టర్ వృత్తిలో నుంచి వచ్చిన వారినే అందులో విజ్ఞానం వున్న వారిని పెడితేనే ఆ డిపార్టుమెంటుకు న్యాయంగా వుంటుంది. లేకపోతే అనవసరంగా ఒకరి మాట ఒకరికి తెలియని పద్ధతిగా వుంటుంది. ట్రైబల్స్ కోసం భద్రాచలంలో ఐ.డి. ఆసుపత్రి ఒకటి సెపరేట్‌గా వున్నది. దానికి ఫండ్స్ ఐ.టి.డి నుంచి వేమా వుంటాయి. ఐ.డి. ఆసుపత్రి డ్రాయింగ్ పవర్స్ ఐ.డి. మెడికల్

ఆఫీసర్ కు యివ్వకుండా, గవర్నమెంట్ సివిల్ సర్జన్ చేతిలో పెట్టారు. దయచేసి అది విడదీయ్యండి. ఎవరిది వారికే వుంచండి. వైద్య విషయానికి వచ్చేసరికి దీనిలో ప్రైవైటేజేషన్ బాగా పెరిగిపోయింది. ధర్మాసుపత్రులు ఎందుకు పనికి రాకుండా అప్రతిష్టపాలు అవుతున్నాయి. అదే విధంగా పేదలకు అందుబాటులో వైద్య సదుపాయం లేకుండా పోతున్నది. ఇది ప్రమాదకరమైన ధోరణి. ఈ ధోరణిని అరికట్టే విధంగా పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ప్రజలకు అందుబాటులోకి వచ్చేటట్లు చూడాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను

Dr. V. Kesanma (Gorantla) :—Sir, I support the demands presented by the Minister for Medical & Health for the year 1989–90.

Our Government, in six years of its rule has improved the medical facilities very vastly in the rural areas and it has streamlined the whole medical administration in a phased manner. In the rural areas, when you see in 1983, there were only 400 P.H.Cs., but now it has been increased to more than 12,000. Not only that, for purchase of medicine for every P.H.C., our Government is providing Rs. 30,000/—whereas it was only Rs. 10,000 previously Not only that, our Government has ereated a Commissionarate to look-after all the Hospitals that are having more than 30 beds. For this, certain autonomous powers have been given to this Commissionarate to raise the institutional finances and to raise resource through voluntary organisations also.

(Interruptions) (Bell)

Sir, what our Government has achieved in the six year, I am telling. I will also tell the points which the Government has to take care of after that.

Many x-ray units have been started and air-conditioners were also provided to all these hospitals which are having 100 beds and more Our Government has also taken a step to provide in all these hospitals to diagnise very precisely by providing ultrasonic scanners in all these hospitals. Now we are seeing that most of the doctors are not willing to go to the rural areas to serve the public. To over come this our Government has created the Andhra Pradesh Health and Medical and Housing Infrastructure Development Corporation. With this Corporation nearly we are constructing all the quarters for the staff including para-medical staff in 210 mandals and we are also thinking of completing this programme in a phased manner in two to three years.

Not only on medical side, but in education side also we have taken keen interest. In the first year, we have started the University

to improve the Medical standards and to give a common syllabus to all the medical Colleges. Not only this, Allopathi medicine is given importance along with Ayurvedic, Unani and Homoeopathi medicine is also given importance in these six years. Previously, less than Rs. 1 crore was provided for this Budget but now we are providing more than Rs 2 crores.

The Super Specilities is another important thing which we have taken into consideration We are trying to give this to Nizam Orthopaedic Institution; a super speciality hospital at Tirupathi and Vijayawada, covering all these regions to serve the people better Many people are going now to other states to get medical treatment. I hope in future we are preventing patients who are going outside the state but also we are attracting patients from other nations, mainly, from Gulf countries.

I wanted to bring to the Ministers's point of view, certain important things. Now many doctors in Auyurvedic, Homeopathi etc are being posted to rural areas. You see rural people's ideals. They are not interested in taking these medicines. They are mainly depending on injections. They like injections. Without administering injections they will not consider it to be treatment but the educated people are interested in Ayurvedic and Homoeopathi today. So, the Government should take care to open these institutions mainly at mandal headquarters, where there will be atleast some population who are educated-but in rural areas the Government should give importance for only Allopathi which People are liking very much.

Not only this, leprosy programme is another important programme, which the Government should look after. Because we are loosing much man-power due to this crippling disease. Nearly 40 lakh patients are there in this nation, and out of this, six lakh patients are in this State. The Government should give more importance especiall for this multi drug therapy to prevent this crippling disease by 200 A.D.

Family Planning is the most important programme. Unless we control this and unless we take this programme into consideration, I won't think the nation is going to be threatened by atomic explosion-but it is definite that it is going to be threatened by population explosion, in future. So we have to take important steps to certain this. But the Central Government should take care of this mainly, because Tamilnadu has achieved tredou progres -but the reward given to this state for achieving this programme is: reduction in their representatives in the Lok Sabha from 41 to 39. In China 'one child

programme' is there but I do not think why the Central Government should think of introducing a "Two child norm" also in this nation for the future development of the nation.

Sir, I thank you for giving me this opportunity.

Shri Shiv Rao Shetkar (Narayankhed) :—Sir, I have to give an account of my own experience in Osmania Hospital on 6th January. It is my own experience. It was an unfortunate experience which I have to explain before this august House. 7-00 సా॥

On 6th January I had been to Osmania General Hospital because I got some pain in my chest. I had been to Ahmedabad and there on that night I had to catch the train and I unfortunately fell down and got the injury on my chest and straight I came over to Hyderabad. By the time I got down at Hyderabad Station, I was having severe pain. Immediately I rushed to the Osmania Hospital. I event to the X-ray unit first, since my doctor of M.L.As. Quarters had directed me to go there. There my chest X-ray was taken and immediately I was told that my 6th rib on right side had given a crack. Then, they asked me to approach the Superintendent, Osmania Hospital and I had been to him and found that he was engaged in some meeting. It was Friday and it was 1-30. Later on, I was asked by a Doctor to go to Resident Medical Officer-I, who was Dr. Babu. He received me so coldly and asked me to go to Out Patient R.M.O.I. I was made to sit in a wheeled chair and was carried upto the Out-patient. It is something like one Kilometer from the interior part of the Osmania Hospital to the Out-patient wing.

Sir, I am sorry to say......there in the Out-patient, I was made to lie down on a table. It was so dirty......it was so unclean that myself had refused. Then I asked them "Is it the table wherein one has to lie down ?" The answer was : "No Sir, this is the table where you have even to lie down." I was made to lie down and I was examined. I told them that "I got my X-ray with the Report, saying that I got crack and please admit me".

They took me to the ward and there they asked me to lie down on the bed. No linen was there. The bed-sheet which was spread, was so dirty that I did not intend to lie down on it. The doctor concerned on that ward informed me that "The Specialist would be called for......please lie down." Then I asked him as to by what time he would come. He told me "After 4-30 he may

come and we have to send an ambulance for him" Later, I wa asked by the doctor who was incharge of that ward to get medicine Sir, these medicines are common medicines, ampicilline and something–they are pain relieving medicines. Then I asked "Don't you have ?" The answer was "No Sir, we do not have at all. Please you get from the out-side shop". Then I asked them "please, I want to speak with the Resident Medical Officer". Then, R.M.O.–I came and he told me "We do not have these medicines Sir. Though you are M.L.A., – but we have to give you all the correct information. We do not have medicines at all".

In the meanwhile that Ambulance Van driver came and asked me that "There was no petrol in the Ambulance. How can I get the doctor specialist. No petrol is there. Now can I get the Doctor ?" The Superintendent was in the meeting. After waiting for two hours, the doctor told me that there was no petrol. He asked me to arrange some car so that the specialist would be brought over to the Hospital. The R.M.O., had asked him driver to go to the Superintendent to get the petrol. When the driver had been to the Superintendent, he was in some meeting and as such he could not get the petrol.

Sir, after waiting for three and half hours....I had to came back to my quarter....and I was made and compelled to come back. Sir, there was no petrol....no ambulance....no medicine.... no linen for spreading on beds ! Even they no courtesy to speak ! That R.M.O.–I....Dr. Babu could not bother at all.

Sir, that being the harrowing experience, and that I wanted to convey to my young Minister who has taken charge. But the whole contemination should go to the administration-to the Director of Medicine to the Superintendent of Osmania General Hospital,

Sir, we are the boarders of this city. We have learnt here and we have been brought up here and for the last twenty years I have been in the august House. If this is my experience to see, what about the ordinary citizen? That Osmania General Hospital has been brought to such a lowest level that an ordinary citizen cannot bear there.

Just now, hithcito, as my friend Mr. Amanulla Khan told, کتنی کی گندگی ہے وہاں پر بیٹھ بھی نہیں سکتے اور اٹھ بھی نہیں سکتے

అంత దౌర్భాగ్య పరిస్థితిలో ఆ హాస్పిటల్ వుంది. అక్కడ ఉండటానికి భయోత్పాదకంగా ఉంది.

I have to rush back immediately and reported the matter to the concerned. They told us: "Sir, we do not have linen, we do have medicines-we do not have petrol and we do not have even doctors." They have no courtesy at all.

This being the case, when we are discussing about these Demands, we are ashamed of the affairs and the circumstances of the department.

I thank you Sir, for giving me this opportunity.

శ్రీ మహమ్మద్ జానీ:—అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో వున్న పరిస్థితిని బట్టి వైద్య ఆరోగ్య శాఖలను కలిపి సమీక్ష చేస్తే ఒక్క మాటలో చెప్పాలంటే అవినీతి, బంధుప్రీతితో నిండివుందని చెప్పడానికి సందేహం లేదు. దేశంలో ప్రధానంగా సంక్షేమం అనేది ఏదైనా ప్రజలకు అందచేయాలంటే వైద్య ఆరోగ్యానికి మించిన ఆరోగ్యం వుందని నమ్మేవారిలో నేను ఒకడిని. కనుక దానికి ఎంత మొత్తం కావలసివచ్చినా కేటాయించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని మనవి చేస్తున్నాను. కాని ఈ బడ్జెటు చూస్తే దురదృష్టవశాత్తు ప్రజారోగ్య శాఖ పరిస్థితి దిగజారిందని చెప్పక తప్పదు. బడ్జెటు ఎలోకేషన్‌లో 2.6 పర్సెంట్ మాత్రమే కేటాయించడం, గత సంవత్సరాలలో ఈ శాఖ చేసిన బాకీలను కూడా పూడ్చటానికి వీలులేని విధంగా డిమాండ్ తయారుచేయడం జరిగింది. అందువల్ల ఈ రాష్ట్రంలో మెరుగైన వైద్యం ఏవిధంగా వస్తుందో నాకు అర్థం కావడం లేదు. దీనిపై మంత్రిగారు ఏమి చేస్తారో వేచిచూడాలి.

గత నాలుగయిదు సంవత్సరాల పరిస్థితిని పరిశీలిస్తే, నేను ముందుమాటగా 7-10 సా
చెప్పిన బంధు ప్రీతి, అవినీతి ఏ విధంగా వుందో చెప్పవలసిన బాధ్యత వుంది. విజయవాడలో హాస్పిటల్ సూపరింటెండెంట్ ఖాళీ ఏర్పడింది. ఈ రాష్ట్రములో వైద్య నిపుణులు అనేక మంది వున్నారు. సర్వీసులో వుండి పని చేస్తున్నారు. వారందరిని కాదని, పది సంవత్సరాల క్రితము రిటైరు అయిన వ్యక్తిని తీసుకువచ్చి సూపరింటెండెంటుగా వేయడములో యీ ప్రభుత్వం యొక్క వుద్దేశము ఏమిటి అని అడుగుతున్నాను. దానిని బంధుప్రీతి అంటామా ఏమంటాము? ఇలాంటి దౌర్భాగ్య చర్యకు యీ ప్రభుత్వం ఎందుకు దిగజారిందో ప్రజలకు సంజాయిషీ చెప్పవలసిన అవసరం వుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. గుంటూరు హాస్పిటల్‌లో అనేక మంది సీనియర్ డాక్టర్లు వుండగా విదేశాలలో పనిచేసి వచ్చిన ఒక జూనియర్ డాక్టరును అక్కడ హాస్పిటల్ అధికారిగా నియమించడంలో ప్రభుత్వ వుద్దేశం ఏమిటి? ఆమె పైన హాస్పిటల్ సిబ్బంది నుండి ప్రజానీకము నుండి కంప్లైంట్సు వచ్చినవి. ఏమి చేయలేదు, ముఖ్యమంత్రిగారి బంధువు అనా? ఆమె ముఖ్యమంత్రిగారి బంధువు అని చెప్పి కార్యక్రమాలు నడుపుతున్నారని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

(యింటరప్షన్)

స్వయంగా ఆమె చెప్పుకుంటున్న విషయాన్ని యింతకు ముందున్న మంత్రి వెంకటేశ్వర రావు గారికి వ్రాతపూర్వకంగా మనవి చేయడం జరిగింది. కాని దురదృష్టవశాత్తు ఎలాంటి చర్య తీసుకోలేదు. పోతే ఆనాడు నిజాం నవాబుగారు 65 సంవత్సరాల క్రితము రెండు కోట్ల రూపాయలు వెచ్చించి పేద ప్రజానీకము కొరకు—కులమత రహితంగా—క్రానిక్ డిసీజెస్ నుండి కాపాడడానికి నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్‌ను స్థాపించడం జరిగింది. దానికున్న చరిత్రను విస్మరించి వ్యాపార నిమిత్తం అమెరికానుండి దిగుమతి చేసిన అమెరికన్ సిటిజన్‌షిప్ కలిగిన కాకర్ల సుబ్బారావు గారిని తీసుకువచ్చి వేయడములో యీ ప్రభుత్వం యొక్క వుద్దేశం ఏమిటో కూడ చెప్పవలసిన బాధ్యత వున్నదని మనవి చేస్తున్నాను. అవి మచ్చుకు కొన్ని ఉదాహరణలు.

Chairman :—What is the nature of his ci izenship? Is it by b:rth?

శ్రీ మహమ్మద్ జానీ:—ఈ భారత దేశము పనికిరాదని తనకున్న పౌరసత్వాన్ని కాదని, విదేశాలలో పౌరసత్వాన్ని తీసుకున్న మనిషి అని మనవి చేస్తున్నాను. ఆ పౌరసత్వాన్ని రద్దుచేసుకొని భారతీయ పౌరసత్వాన్ని తీసుకుంటే సగర్వంగా వుంటుందని మనవి చేస్తున్నాను. మీరు కామెంటు చేశారు గాబట్టి చెబుతున్నాను. ఈ భారత దేశములో నిపుణులు లేరా? వైద్య రంగములో పేరు ప్రఖ్యాతులు కలిగిన డాక్టర్లు లేరా అని అడుగుతున్నాను. ఇవన్ని ఉదాహరణలు. ఇంకా చెప్పాలంటే చాలా వున్నవి. అందుని ఇంత అవినీతి, బంధుప్రీతికి నిలయము అయిందని మొదటి మాటగా చెప్పవలసి వచ్చింది.

పోతే ప్రజారోగ్యానికి మించిన సంక్షేమము లేదని గుర్తించినప్పుడు, గ్రామీణ ప్రాంతాలలో వైద్య సదుపాయాలు కల్పించవలసిన బాధ్యత ప్రతి ప్రభుత్వము మీద వుంటుంది. కావలసిన నిధులు వెచ్చించాలి. ముఖ్యంగా, నేషనల్ మలేరియా ఎరాడికేషను స్కీము కొంతవరకు పనిచేసినా, కొద్ది సంవత్సరాలుగా పరిశీలిస్తే యీ స్కీముకు మూసివేశారా. మలేరియా నిర్మూలన పథకాన్ని టోటలుగా నిలిపివేశారా అనే అనుమానం కలుగుతుంది. దానికి కేంద్ర ప్రభుత్వం 50 పర్సంటు నిధులు ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం 50 పర్సంటు చెల్లించగలిగిన పరిస్థితి వుంటే—నిధులు లేక యీ స్కీముకు ఫుల్ స్టాప్ పెట్టారేమో. మలేరియా మళ్ళీ ఉధృతంగా వ్యాపిస్తున్నది. ఈ సభలో దోమల మీద చర్చ జరిగింది. దోమల బెడదను, తీవ్రతను ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం వుంది. ఇదివరలో మలేరియా నిర్మూలనకు వాడిన డిడిటి. మందు యీనాడు కన్పించడం లేదు. మలేరియా నిర్మూలన కార్యక్రమం లేనందున, హైదరాబాదులోగాని మిగతా ప్రాంతాలలోగాని ఆఖరుకు దురదృష్టవశాత్తు యం.ఎల్.ఎ. క్వార్టర్సును కూడ దోమలు పూర్తిగా ఆక్రమించేసిన పరిస్థితి వుంది. మందులు చల్లే కార్యక్రమము చేశామని ప్రభుత్వం చెప్తూవుంటుంది, గాని అది కన్పించడంలేదు. మలేరియా నిర్మూలన కొరకు

కావలసిన నిధులు కేటాయించి కార్యక్రమము తీసుకోవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. రెండవది, జాతీయ క్షయవ్యాధి నియంత్రణ కార్యక్రమం వుంది. దాని క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50 : 50 పర్సెంటు పెట్టుకోవలసి వుంది. క్షయవ్యాధి కొంతవరకు అదుపులోవున్నప్పటికీ ఆంధ్రదేశములో పూర్తిగాపోలేదు. హరిజనులు, గిరిజనులు పేదవారు వున్నచోట యింకా వుంది. దాని నిర్మూలన కొరకు కార్యక్రమం తీసుకోవాలి. క్షయ నిరోధక కార్యక్రమాలను చేపట్టాలి. మా జిల్లాలో మంగళగిరిలో టి. బి హాస్పిటలు వుంది. దానిని వైద్య విజ్ఞాన పరిషత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అయితే దురదృష్టవశాత్తు ఆల్టర్నేటివ్ ఏమీ చేయలేదు మచ్చుకు 10 బెడ్స్ హాస్పిటలు పెట్టినందుక—యిదివరలో 250 బెడ్స్ వుండేవి– వీద పేషంటులను గుంటూరుకు తరలించడము జరుగుతోంది. వ్యాధిగ్రస్తులను ఆదుకోడానికి యీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నదని చెప్పడానికి వెనుకాడడంలేదు. ఇకపోతే మంత్రిగారు డిమాండులో ఘనంగా చెప్పుకున్నారు– ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 1984-85 లో కన్నా దాదాపు 1000 ఎక్కువ చేశామని– 1248 వరకు తీసుకువెళ్ళాము, పల్లెటూళ్ళలో స్థాపించామని మంత్రిగారు డిమాండులో చెప్పారు. మండలాలలో గ్రామీణ ప్రాంతాలలో, గ్రామీణ ప్రజానీకాన్ని ఆదుకోడానికి ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్సు ఎంతమంది వున్నారని ప్రశ్నిస్తున్నాను. డాక్టర్సు లేను సరిగదా, మందులు ఎన్ని పంపిస్తున్నారు ? కేవలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పెట్టామని చెప్పుకుంటే సరిపోదు. వాటికి కావలసిన మందులనగాని డాక్టర్సునుగాని, సిబ్బందినిగాని ఏర్పాటుచేయవలసిన అవసరం వుంది. అందరికి వైద్య సదుపాయము కల్పించిననాడే ప్రజారోగ్యశాఖ ఆరోగ్యముగా వుంటుంది. ఇప్పుడు అది అనారోగ్యంగా వుందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

ఇకపోతే కండ్ల ఆసుపత్రులను విరివిరిగా స్థాపించాలి. నేత్ర బ్యాంకును హైదరాబాదులో పెడితేనే చాలదు. ఆంధ్రరాష్ట్రము యొక్క ముఖ్యమైనటువంటి హాస్పిటల్సులో నెలకొల్పాలి. ఉదాహరణకు విశాఖపట్టణం, గుంటూరు, కర్నూలు తిరుపతిలాంటి పెద్ద పట్టణాలలో వున్న హాస్పిటల్సులో నేత్రబ్యాంకులను ఎస్టాబ్లిష్ చేయవలసిన అవసరం వుంది. మనిషి చూపును కాపాడవలసిన బాధ్యత ప్రజారోగ్య శాఖమీద వుందని మనవి చేస్తున్నాను. అన్నింటికి మించి ప్రివెంటివ్ మెజర్సు గురించి శ్రద్ధతీసుకోవాలి. రోగ నిరోధక చర్యలు తీసుకోడానికి ప్రజలలో ప్రచారము చేయాలి. దానికి కావలసిన పరికరాలను సమకూర్చి గ్రామాలలో పట్టణాలలో యీ కార్యక్రమాన్ని ఉధృతం చేస్తే అలు రోగాలు రాకుండా నిరోధించడానికి మనము ప్రయత్నించినవారము అవుతాము, తద్వారా ప్రజానీకానికి మేలు చేయడానికి అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను.

ఉస్మానియా జనరల్ హాస్పిటల్ గురించి, గాంధీ జనరల్ హాస్పిటల్ గురించి అనేకమంది పెద్దలు ఇంతకుముందు చెప్పారు ఉస్మానియా జనరల్

హాస్పిటల్ నిజాం నవాబుగారి హయాములో నిర్మాణం చేయడం జరిగింది. ఇప్పుడు అక్కడ పరిస్థితి ఏవిధంగా ఉందో శ్రీ శివరావు షేట్కర్ గారు వారి భాషలో చెప్పడం జరిగింది. ఆ ప్రతిష్టాకరమైన హాస్పిటల్సును మనం తీర్చిదిద్ద వలసిన అవసరం ఎంతయినా ఉందని మనవి చేస్తున్నాను. మనం ఈ సభలో అనేక సార్లు మందుల స్కార్సిటీ గురించి చర్చించడం జరిగింది. ముందుగా నిజాం ఆర్థో పెయిడిక్ హాస్పిటల్‌లో ఉన్న పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకొని రాదలచు కున్నాను. 1986లో నిజాం ఆర్థో పెయిడిక్ హాస్పిటల్‌కు సంబంధించిన బిల్లు ఈ సభలో ప్రవేశపెట్టినపుడు ఇక్కడున్నటువంటి సభ్యులందరూ దానిమీద మాట్లాడడం జరిగింది. ముఖ్యమంత్రిగారు స్వయంగా ఈ సభలో ఎష్యూరెన్సు ఇవ్వడం జరిగింది. 60% పేదలకు అక్కడ ఉచితంగా వైద్యం చేస్తామని చెప్పారు. పేయింగ్ పేషంట్సుకు కూడా ఈ వసతి కలుగజేస్తామని చెప్పడం జరిగింది ఆనాడు. ఆనాడు కులమత రహితంగా పేద ప్రజలకు సేవ చేయాలని నిగంకుశ నిజాం నవాబు 2 కోట్ల రూపాయలు వెచ్చించి నిజాం ఆర్థో పెయిడిక్ హాస్పిటలును ఏర్పాటు చేస్తే ప్రజాస్వామ్యంలో మీరు పేదలకు కాకుండా ధనవంతులకు దానిని నిలయంగా చేసారని మనవి చేస్తున్నాను. ఆ హాస్పిటలును మోడల్ హాస్పిటలుగా తయారు చేస్తామని చెప్పుకున్న ఈ ప్రభుత్వం—అన్ని సదుపాయాలు కలిగిన ఈ హాస్పిటలు ధనవంతులకు పనికి వస్తున్నది తప్ప పేద ప్రజానీకానికి పనికి రావడం లేదని మనవిచేస్తున్నాను మంగళగిరి మండలానికి చెందిన 12 సంవత్సరాల ఎస్.టి. కుర్రవానికి హార్టు మారిస్తే కాని బ్రతకడని డాక్టర్సు చెప్పడం జరిగింది. ఆయన నిజాం ఆర్థోపెయిడిక్ హాస్పిటలుకు వెళితే 28 వేల రూపాయలు ఆ ఆపరేషనుకు కావాలని నిజాం ఆర్థోపెయిడిక్ హాస్పిటలులోని నిపుణులు చెప్పడం జరిగింది. ఇది ఎంత దురదృష్టకరమైన సంఘటనో ఆలోచించాలని కోరుతున్నాను. ఆ సర్టిఫికేట్సు గురించి నేను నా లెటర్ ప్యాడ్ మీద ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని రావడం జరిగింది, అలాగే ప్రధానమంత్రి గారికి కూడా వ్రాయడం జరిగింది. ప్రధానమంత్రిగారి నిధినుంచి కొంత ఇచ్చి ఆదుకోండి—గిరిజన బాలునికి ఈ ఆపరేషను చేస్తే బ్రతుకుతాడట, ఆయన జీవితానికి పునర్జన్మ చేయండని ప్రధానమంత్రిగారికి, అలాగే ముఖ్యమంత్రిగారికి వ్రాయడం జరిగింది ఆ విషయంలో ముఖ్యమంత్రిగారు ఏమి చేసేదీ చెప్పలేదు. నాకు జవాబు కూడా రాలేదు. ఆ సర్టిఫికేట్సు ఇస్తే ప్రధానమంత్రిగారు ప్రధానమంత్రి నిధినుంచి దాదాపు 10 వేల రూపాయలు కేటాయిస్తామని చెప్పడం జరిగింది. నిజాం ఆర్థోపెయిడిక్ హాస్పిటలు ఎవరికి పనికి వస్తుందో చెప్పడానికి ఇది చెబుతున్నాను. ఆనాడు నిజాం నవాబు ఎందుకు దానిని ఎస్టాబ్లిష్ చేసాడు? ప్రజాస్వామ్యంలో ఉన్న మనం, పేద ప్రజలకు వైద్యం సమకూర్చవలసిన బాధ్యత కలిగిన మనం ఈనాడు చేస్తున్న పని ఏమిటని అడుగుతున్నాను ఈవిధంగా నిజాం ఆర్థోపెయిడిక్ హాస్పిటలు పరిస్థితి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిని చక్కదిద్దవలసిన అవసరం ఉంది. నిజాం ఆర్థోపెయిడిక్ హాస్పిటలుకు పేదలు పోతే ఒకరోజు ఉంచి తరువాత

ఉస్మానియా హాస్పిటలుకు కాని గాంధీ హాస్పిటలుకు కాని తరలించే పరిస్థితి ఉందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఉస్మానియా హాస్పిటలుకు సంబంధించిన నిధులు, గాంధీ హాస్పిటలుకు సంబంధించిన నిధులు నిజాం ఆర్థోపెయిడిక్ హాస్పిటలుకు తరలించడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. ఇంతకన్నా దారుణం ఇంకొకటి ఉండదు. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్సునుంచి నిధులను ఆర్థోపెయిడిక్ హాస్పిటలుకు తరలిస్తూ పేద పేషంట్సుకు మాత్రం ఆర్థోపెయిడిక్ హాస్పిటలు నుంచి మందులు లేని ఆ రెండు హాస్పిటల్సుకు తరలించడం జరుగుతున్నది. తద్వారా పేద రోగులను స్మశానానికి తరలిస్తున్నారు. దీనిని గ్రహించ వలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది ఈనాడు యువకుడయిన మంత్రి ఉన్నారు. ఆయన ఈ విషయం ఆలోచించాలని కోరుతున్నాను. ఈ అసమానతలు తొలగించ వలసిందిగా మనవి చేస్తున్నాను. పేద ప్రజలను ఆదుకునే విధంగా కార్యక్రమాలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్సు యొక్క పరిస్థితి హృదయవిదారకరంగా ఉందని మనవి చేస్తున్నాను. ఏ హాస్పిటల్ లోనూ మందులు దొరకడం లేదు. పేషంట్సు ఎవరయినా పోతే బయట నుంచి మందులు తెచ్చుకుంటామని అంటే ప్రిస్క్రిప్షను వ్రాసి ఇస్తామని అంటున్నారు. సామాన్యమైన పెన్సిలిన్ ఇంజక్షను ఇచ్చే పరిస్థితులలో కూడా హాస్పిటల్సు లేవు. దానిని గురించి ఆలోచించాలి. ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. దీని మీద ఇక్కడున్న శాసన సభ్యులందరు ఆందోళన వెలిబుచ్చడం జరిగింది. ఇది శాసన సభ్యులకు పరిమితం అయింది కాదని మనవి చేస్తున్నాను. ఈ వేళ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య అని మనవి చేస్తున్నాను. మందులు తయారుచేసే కంపెనీలకు ఈ ప్రభుత్వం 6 కోట్ల రూపాయలు బాకీ ఉందని మనవి చేస్తున్నాను. బాకీలు చెల్లిస్తేనే మీకు మందులు సప్లయి చేస్తామనే విధంగా వారు ఉన్నారని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ హాస్పిటల్సుకు మందులు సప్లయి చేసే కార్యక్రమాన్ని వారు పూర్తిగా నిలిపి వేసారని చెప్పడానికి విచారిస్తున్నాను. ఇది బాహాటంగా మందుల కంపెనీలవారు పత్రికాముఖంగా చెప్పిన మాట అని కూడా నేను మనవి చేస్తున్నాను. ఇది ప్రభుత్వం కూడా ఒప్పుకున్నది. ఇది ఎంత దురదృష్టకరమైన విషయమో గమనించాలని కోరుతున్నాను. ఈ డిపార్టుమెంటు ఏ విధంగా ఉందో ఒకసారి మీ దృష్టికి తీసుకొని వస్తున్నాము. మెడికల్ ఆర్.సి. రెన్యూవల్ కోసం పెడితే 21-12-1988న మెడికల్ ఆర్.సి. మేము 31-12-1989 వరకు ఎక్స్టెండు చేస్తున్నాము అని 27-12-88న వారు ఇచ్చిన ఆర్.సి రిలీజ్ చేసారు. ఈ పద్ధతి రాష్ట్రంలో ఉంది. మూడు రోజులలో ఈ ఆర్.సి. ప్రకారంగా ఆంధ్ర రాష్ట్రంలో ఎంత విలువ చేసే మందులు కంపెనీవారు సప్లయి చేసారో చెప్ప మనండి. ఇంతకన్నా దారుణమైన పాలన ఎక్కడైనా ఉంటుందా అని అడుగు తున్నాను. అవినీతికి నిలయమైన పాలన ప్రజారోగ్య శాఖలో ఉందని చెప్పడానికి నేను వెనుకాడడం లేదు. దీనిని సరిదిద్దుకోవాలని మనవి చేస్తున్నాను. ఇప్పటి

వరకు మీరు సర్జికల్ ఆర్. సి ఇవ్వలేకపోయారు. ఇప్పటికైనా సర్జికల్ ఆర్.సి. ఇచ్చేట్లుగా మీరు కార్యక్రమం తీసుకోవాలి. ఎక్కడైనా యాక్సిడెంటు అయి వుండు ఏర్పడితే దానికి కట్టు కట్టడానికి క్లాత్ కాని దూది కాని మీ దగ్గర లేదు. అటువంటి అధ్వాన్నమైన పరిస్థితులు ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలోని హాస్పటల్సులో ఉన్నాయి, దీని బాధ్యత మీది కాదా అని అడుగుతున్నాను. దీనికి రెక్టిఫై చేయవలసిన బాధ్యత మీకు లేదా అని అడుగుతున్నాను. దీనిని ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు జవాబు చెప్పవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందా లేదా అని అడుగుతున్నాను. ఈ పరిస్థితులను మెరుగుపరచవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను, ముఖ్యంగా పేద ప్రజలను ఆదుకోవడానికి ప్రయత్నంచేయాలి. మా గుంటూరు హాస్పిటలుకు 4 జిల్లాల నుంచి ప్రజలు వస్తారు. ప్రకాశం, గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాల నుంచి వస్తారు. వారు ఒక ఆశతో వస్తారు. ఇది పెద్ద హాస్పిటలు, అన్ని ఎక్విప్‌మెంట్సు ఉంటాయి, నిపుణులైన డాక్టర్సు ఉంటారు—వారు మా రోగాలు పోగొట్టడానికి ప్రయత్నం చేస్తారనే ఆశతో పేదలు ఎంతో ఖర్చు చేసుకొని 5, 10 రోజులు ఉండే విధంగా గుంటూరు హాస్పిటలుకు వస్తారని మనవి చేస్తున్నాను.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

7-30 గం. ఈ సందర్భంలో ఒక మాట చెపుతాను-శివరావుపేట్కర్ గారు చెప్పిన ఉస్మానియా
పా. ఆస్పత్రి దుస్థితిని సవరించవలసిందిగా మనవి చేస్తున్నాను. అది అలాంటి అధ్వాన్న పరిస్థితిలో ఉందని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం సభలో కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చాను—అనేక వేకెన్సీలు ఆస్పత్రులలో ఉన్నాయి, ఆ వేకెన్సీలు పూర్తి చేయండని విజ్ఞప్తి చేయడం జరిగింది. ప్రభుత్వం ఆ పని మాత్రం చేయలేదు-విదేశాల నుంచి వచ్చిన వారికి మాత్రం ఆస్పత్రులలో అధికారులుగా పోస్టింగ్స్ ఇచ్చారు తప్ప. ప్రజలకు వైద్యం చేసే విషయం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. గత సంవత్సరము నేను ప్రశ్నించాను-సభలో ప్రభుత్వం చెప్పింది-అప్పటి మంత్రి చెప్పారు-కన్సల్టేటివ్ కమిటీస్ పెడుతున్నాము అని—అవి ఎక్కడ ఉన్నాయి మంత్రి చెబుతారా? సలహా కమిటీలు వేశారా? రెండు సంవత్సరాల నుంచి చెపుతున్నాము—నేటికి కూడా ఒక్క ఆస్పత్రికి కూడా సలహా కమిటీ వేయలేదే గొప్పగా చెపుతున్నారు శాసన సభ్యులను కూడా అందులో వేసామని, అన్ని ఆస్పత్రులను రాక్షస పాలనకు వదిలిపెడుతున్నారు. ఇది చాలా ప్రమాదం—ఇప్పటికైనా రెక్టిఫయ్ చేసుకోండని మనవి చేస్తున్నాను. ఇంకొక ఉదాహరణ చెపుతున్నాను—ఖమ్మం ఆస్పత్రిలో జరిగిన విషయం నా దృష్టికి వచ్చింది. హామీద్ అనే అతను లారీ ఏక్సిడెంట్‌కు గురవుతే-మూడు రోజులు ఖమ్మం ఆస్పత్రిలో ఉంచి, మందులు ఇవ్వలేదు. నాలుగవ రోజు చెప్పారు-ఆస్పత్రిలో మందులు లేవు, వరంగల్ గానీ గుంటూరు గానీ వెళితే ప్రాణం మిగులుతుందని చెపితే-ఆయన గుంటూరు ఆస్పత్రికి వెళ్లాడు. రాత్రి జాయిన్ అయితే బెడ్ ఇచ్చారు తప్ప ఒక

టేబ్లెట్ ఇవ్వలేదు, ఇంజక్షన్ ఇవ్వలేదు.—జాయిన్ అయిన 12 గంటల చచ్చిపోయాడు-దీనికి ఎవరు బాధ్యులు? ఈ బాధ్యులైన వారిని ఏమి చేయాలి? ఇలాంటి హమీద్‌లు ఎంత మంది ఈ రాష్ట్రంలో బలై పోతున్నారు? ఈ ప్రభుత్వం నిర్లక్ష్యానికి బలై పోతున్నారు?-అని అడుగుతున్నాను. దీనికి జవాబు చెప్పడం ప్రభుత్వ బాధ్యత కాదా' ఇలాంటి పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయి. మెడికల్ కాలేజిల విషయంలో-లేక లేక ఈ రాష్ట్రంలో ఒక మైనారిటీస్‌కు సంబంధించిన మెడికల్ కాలేజి-పక్కన మెడికల్ కాలేజీ ఉంది-ఈ ప్రభుత్వం దానిని పెట్టనివ్వంది లేదు-సహాయించని సహాయింపు లేదు-సాధించని సాధింపు లేదు-మైనారిటీస్ అని చేస్తున్నారు-సిద్ధార్థ కాలేజీకి ఇచ్చిన గుర్తింపు దీనికి ఎందుకు ఇవ్వారు? వేరే చోట్ల చేస్తున్న సౌకర్యాలు ఇక్కడ ఎందుకు చేయరు? కాలేజీలో లోపాలు ఉంటే సరిదిద్ద వలసిన పని కూడా ప్రభుత్వానికి ఉంది-కానీ పూర్తిగా దానిని తుడిచివేయడానికి ప్రయత్నం చేస్తున్నది. ఇంతకంటే సిగ్గు చేటయిన విషయం ఇంకొకటి లేదు-అలాంటి చర్యలను ఆపివేయవలసి ఉందని మనవి చేస్తున్నాను. టెంపరరీ డాక్టర్సు చాలామంది పనిచేస్తున్నారు-ప్రభుత్వం డైలీ వేజెస్ మీద పని తీసుకొంది. వారిని కన్‌ఫరమ్ చేయడానికి చర్యలు తీసుకోవడం లేదు. గ్రామీణ ప్రాంతాలకు డాక్టర్సును తరలించాలంటే వారికి ప్రత్యేకమైన ఎలవెన్సు ఇచ్చి వారిని పర్మెనెంట్ చేయాలి. హైదరాబాదు, విశాఖపట్నం, గుంటూరు ప్రాంతాలలో పనిచేస్తున్న వారికి అనేక ఎలవెన్సులు, హౌస్ రెంట్ ఎలవెన్సు, సిటీ ఎలవెన్సు ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో పని చేస్తున్న వారికి ఏమీ ఇవ్వడం లేదు. వారు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లరు. వారిక ప్రత్యేకమైన ఎలవెన్సు ఇస్తే-మీరు చేపడుతున్న కార్యక్రమాలు-గ్రామీణులకు ఆరోగ్యం చేకూరుతుంది. డాక్టర్స్ ఎసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాలకృష్ణ పేపర్స్ వారితో కొన్ని విషయాలు మాట్లాడటం, అవి పేపర్స్‌లో రావడం జరిగింది. దానికి డా. వెంకటేశ్వరరావు కౌంటర్ ఇవ్వడం కూడా జరిగింది. ఆయన తప్పు చేసిన వ్యక్తి, దొంగతనం చేసిన వ్యక్తి అయితే ఆయన్ని అత్యున్నత పదవిలో ఎలా ఉంచింది ప్రభుత్వం? ఆయన సౌదీ అరేబియాలో దొంగతనం చేసివస్తే వీరు ఎట్లా పెద్ద ఉద్యోగం ఇచ్చారు? ఈ ఆస్పత్రులలో జరిగిన లోపాలు ఆయన వెల్లడిస్తుంటే ఆయన మీద కక్ష సాధించడానికి చేస్తున్నది ఇది. సౌదీ అరేబియా ప్రభుత్వం డాక్టర్స్ గోపాలకృష్ణకు ఇచ్చిన సర్టిఫికేటు నా దగ్గర ఉంది. డాక్టర్సు రచ్చకెక్కడం, ప్రభుత్వం రచ్చకెక్కడం గబ్బు పట్టిస్తున్నారు. ఇప్పటికయినా మేల్కొని ప్రజారోగ్య శాఖను ప్రజాపరం చేయడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది. లేకపోతే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెపుతారు.

డా. పి. సుబ్బయ్య:— అధ్యక్షా, చాలా సంతోషం-గౌరవ శాసన సభ్యులు ఎన్నో విషయాలు, వారి అమూల్యమైన సలహాలు ఈ ప్రభుత్వానికి ఇచ్చినందుకు మొట్టమొదటగా వారందరికీ నా కృతజ్ఞతలు తెలుపుకున్నాను-ప్రభుత్వపరంగా—ముఖ్యంగా బడ్జెట్ ఎల్లోకేషన్స్ విషయంగా సభ్యులు చాలా

మంది ప్రస్తావించారు. మీకు తెలుసు-1984-85 లో మెడికల్ అండ్ హెల్త్ బడ్జెటు 158 కోట్ల రూపాయలు ఉండింది-ఈరోజు 278 కోట్ల రూపాయలకు పెంచుకోడం జరిగింది. దీనినిబట్టి ఈ ప్రభుత్వం వైద్య సౌకర్యాల కోసం ప్రాముఖ్యత ఇస్తున్న విషయం సభ్యులు గమనించాలని కోరుతున్నాను. గ్రామీణ వైద్య సౌకర్యాల కోసం ఈ ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకుంటోందన డానికి నిదర్శనం-సభ్యులు వ్యక్తం చేసినట్లు-1984-85 సంవత్సరంలో 400 చిల్లర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా ఈరోజు 1900 స్థాయికి పెంచడం జరిగింది.
10 సా. అదే రకంగా సబ్ సెంటర్సు 8327 వరకు పెంచడం జరిగింది. అధ్యక్షా, చాలా మంది సభ్యులు మాట్లాడుతూ సంఖ్య పెంచడం జరిగింది గాని అందులో డాక్టర్సు పోస్టులు భర్తీ చేయులేదని వారు చెప్పడం జరిగింది. 1987 సంవత్సరములో 758 పోస్టులు భర్తీ చేస్తూ ఆర్డర్సు ఇష్యూ చేస్తే అందులో కొంత మంది పోస్టుగ్రాడ్యుయేషను కోర్సులో సీట్సు రావడం వలన కొంత మంది డాక్టర్సు ఆ ఉద్యోగాల్లో చేరలేదు. ఈ హౌస్‌లోనే యిదివరలో చెప్పడం జరిగింది 400 పోస్టులతో భర్తీ చేయడం జరుగుతున్న దీని పారా మెడికల్ స్టాఫ్ విషయంలో గత రెండు మూడు నెలల్లో ఏ.యన్.యం.యన్. పోస్టులు ఫిలప్ చేయడం జరిగింది. మిగతా స్టాఫ్‌ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను సబ్ సెంటర్సులోను అసెంబ్లీ అయ్యే లోపల ఆ ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు అమలు జరిపే విషయంలో చాలా మంది సభ్యులు ప్రస్తావించారు. మన రాష్ట్రము రెండవ ర్యాంకులో ఉందని కేంద్ర ప్రభుత్వము దగ్గర నుంచి ఒక కోటి రూపాయలు బహుమతి పొందిందని మీకు తెలియ చేస్తున్నాను. ఈ సంవత్సరము 70 పర్సెంటు పూర్తి చేసినది. మిగతా టార్గెట్ రెండు మూడు నెలలలో పూర్తి అవుతుంది. హాస్పిటల్స్ మందుల విషయంలోను చాలా మంది సభ్యులు చెప్పారు. ఇదివరకే ఈ సభలో ఈ విషయం చర్చకు వచ్చినప్పుడు కొన్ని కారణాల వలన రేటు కాంట్రాక్టు పొడిగించడం జరిగిందని, మే నెల వరకు అది పొడిగించబడిందని చెప్పడం జరిగింది. డ్రగ్స్ సప్లయి విషయంలో గతములోని ఉన్నటువంటి సిస్టమును ఇంప్రూవ్ చేయడానికి వైద్య విధాన పరిషత్తు కమీషనరుతో కమిటీని వేయడం జరిగింది. వారు ఇంటీరియం రిపోర్టు యివ్వడం జరిగింది. రెండు నెలల్లో-ఫైనల్ రిపోర్టు రాగానే దాని ఆధారంగా చేసుకుని డ్రగ్స్ సప్లయి సిస్టము ఇంప్రూవ్ చేస్తామని, ఆ రిపోర్టును తొందరగా యివ్వమని కోరడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టు ఆధారంగా రేటు కంట్రాక్టు సిస్టము అమలుపరచుతామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. కొంత మంది జాతీయ కుష్ఠు రోగ నిర్మూలన గురించి చెప్పారు. మన రాష్ట్రంలో ఆరు లక్షల మంది కుష్ఠు వ్యాధితో బాధపడుతున్నారు. ఈ వ్యాధి మన రాష్ట్రములో గణనీయంగా తగ్గుదల పట్టింది. విశాఖపట్టణం జిల్లాలో 1000 మంది జనాభాకు 16.2 వ్యాధిగ్రస్తులుండగా 1.6 కి తగ్గింది. శ్రీకాకుళం జిల్లాలో 18.6 నుంచి 8.1 కి తగ్గిందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. 22 జిల్లాలలోను 15 జిల్లాలో అమలు చేయబడుతున్నది ఈ మల్టి డ్రగ్ థెరపీ సిస్టము. మిగతా జిల్లాలలో

యిది ప్రారంభించబడుతుంది. ఈ కుష్ఠు వ్యాధి విషయంలో గణనీయమైన కృషి రాష్ట్ర ప్రభుత్వము చేసిందని కేంద్ర ప్రభుత్వం అభినందించిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. విజయనగరం జిల్లాలో ఎంఫిసిస్ వ్యాధి వ్యాపిస్తే అక్కడ మెడికల్ ఆఫీసర్సు ఆరుగురు, రీజనల్ డైరెక్టర్సు, కలెక్టరు యితర జిల్లా అధికారులు, 79 టీమ్సు రేయింబవళ్ళు కృషి చేసి మరణాల సంఖ్యను పూర్తిగా తగ్గించారు. సెంట్రల్ గవర్నమెంటు నుంచి 50 వేల డోసెస్ పరిసర పారిశుధ్య శాఖ వారికి యివ్వడం జరుగుతున్నదని, యిటువంటి కార్యక్రమాలు చిత్తశుద్ధితో ఉన్న పరిధి మేరకు వనర్లను దృష్టిలో పెట్టుకుని గౌరవ సభ్యులు యిచ్చిన సూచనలను పరిశీలించి నెరవేర్చగలమని, గౌరవ సభ్యులు యిచ్చినటు వంటి కట్ మోషన్సు విత్‌డ్రా చేసుకొని ఆమోదించవలసిందిగా సభ్యులకు విన్న వించుకుంటున్నాను. శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీరాములు:— అధ్యక్షా, మంత్రిగారు సమాధానములో సక్రమంగా చేస్తామని చెప్పారు. ఈ రాష్ట్రములో డాక్టర్సు ఎంప్లాయిమెంట్స్ విషయంలో ఆయుర్వేద డాక్టరైన బి.ఎ.యం.ఎస్. వారిని ఇండియన్ మెడిసన్‌కు చెందిన వారిని ఎంత మందిని తీసుకుంటారు? రెండవ విషయం గతములో వరంగల్లు జిల్లాలో నేను యం యల్ ఏ గా వచ్చిన రోజులలో మహబూబాబాద్‌లో లేడి డాక్టరు లేరు అని పెద్ద యెత్తున ఆందోళన చేస్తే యింత వరకు లేడి డాక్టరును నియమించలేదు. వర్ధన్నపేటలో లేడీ డాక్టరు లేరు. ఎక్స్ రే ప్లాంటు ఉంది అక్కడ. కాని ఆపరేటరు లేరు. వరంగల్లు మహాత్మాగాంధీ జనరల్ హాస్పిటల్ ఉంది. ఆ హాస్పిటల్‌కు ఖమ్మం, కరీంనగరు, వరంగల్లు నుండి చాలా మంది పేషెంట్స్ వస్తూ ఉంటారు. ఈ హాస్పిటల్‌లో ఎట్లాంటి పారిశుధ్యము లేకుండా పోయింది. సరిగా కాంపౌండు లేదు. ఆ హాస్పిటల్ ఆవరణలో పందులు, కుక్కలు వస్తూ ఉంటాయి. ఆ హాస్పిటల్‌కు ఎవరైనా పోయి బయటకు వస్తే రోగి అవు తున్నాడు. నేను ఈ విషయంలో అనేక సార్లు ప్లానింగు బోర్డులో చెప్పాము. దీని విషయంలో వెంటనే శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. యన్.జీ.ఓ.స్‌కు, యం.యల్.ఏస్.కు నిజాం ఇనిస్టిట్యూట్ ఆర్థోపెడికల్ హాస్పిటల్ రీఇంబర్సు మెంటు విధానం ఉంది. చిన్న చిన్న ట్రీట్‌మెంట్సుకు, టెస్ట్‌లకు డబ్బు తెచ్చి కడతాము. ఆ తరువాత రీ ఇంబర్సు చేసుకుంటాము. కాని ఏ పెద్ద ఆపరేషను చేయవలసి వస్తే 10 వేలు తెచ్చి యివ్వాలంటే యం. యల్. ఏ. లకు కష్టంగా ఉంది. ఒకసారి పే చేయాలంటే కష్టము. ఏ కృష్ణబాబుగారి లాంటి వారికైతే యిబ్బంది ఉండదు. ఆఖరికి మంత్రిగారు డాక్టరు సుబ్బయ్య గారికి కూడా ఒకే సారి 10 వేలు చెల్లించలేరు. ఎక్కడైనా డబ్బు తెచ్చి కడితే మరల ఆ డబ్బు గవర్నమెంటు నుంచి వచ్చేటప్పటికి చాలా కాలం పడుతుంది, ఆరు డిపార్టుమెంట్సు ఆ ఫైలు తిరుగుతుంది. శక్రటేరియట్‌కు, అక్కడ నుంచి డైరెక్టరేట్‌కు, అక్కడ నుంచి లెజిస్లేచరుకు, అక్కడ నుంచి మరల శక్రటేరియట్‌కు చివరకు పే అండ్ అక్కౌంట్స్‌కు వెళ్ళుతుంది. ఈ ప్రొసీజరు అంతా అయ్యేటప్పటికి ఆరు

నెలలు పడుతుంది. రీఇంబర్సు విధానంలో హాస్పిటల్ కు ఈ డబ్బు డిపార్టుమెంటే స్వయంగా చెల్లించే విధానం ఎందుకు పాటించకూడదు?

డా. పి. సుబ్బయ్య:—సభ్యులు ఇండియన్ మెడిసన్ డాక్టర్సు గురించి అడిగారు. సభ్యులకు యిదివరకే చెప్పాను. ఈ ఇష్యూ కోర్టులో పెండింగులో ఉంది. కాబట్టి ఏమి చర్యలు తీసుకోవడానికి వీలు లేదు. ప్రభుత్వ పరంగా పి.యస్.సి.కి వ్రాయడం జరిగింది. కేసు కోర్టులో పెండింగులో ఉంది. అందువలన ఏ నిర్ణయము తీసుకొనడానికి వీలు లేని పరిస్థితిలో ఉన్నాము. ఎట్లాగు 400 డాక్టర్సు పోస్టులు భర్తీ చేస్తున్నాము కాబట్టి అందులోంచి ఒక లేడి డాక్టరును వర్ధన్నపేటలో పోస్టు చేయడం జరుగుతుంది. నిజాం ఇనిస్టిట్యూట్ ఆర్థోపెడికల్ హాస్పిటల్ లో యం యల్ ఏస్ రీఇంబర్సుమెంటు గురించి జి. ఓ. ఇష్యూ చేయడం జరిగింది. యం యల్ ఏ లకు ఏ బాధ లేకుండా రీఇంబర్సు చేసే విధానం అందులో ఉంది. ఎంప్లాయీస్ విషయంలో త్రూ ప్రాపర్ చానెల్ నిజామ్ ఆర్థోపెడిక్ ఆసుపత్రికి వచ్చినట్లయితే వారి దగ్గర కూడా డబ్బులు వసూలు చేయడం జరగదని తెలియచేస్తున్నాను. డైరెక్టుగా వెళ్ళే వారి విషయంలో వసూలు చేస్తున్నారేమో గాని త్రూ ప్రాపర్ చానెల్ డిపార్టుమెంటు ద్వారా పోతే వాళ్ల దగ్గర కూడా ముందుగా డబ్బులు వసూలు చేసేది జరగదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— గౌరవ మంత్రిగారికి ఈ రాష్ట్రము లోపల ప్రియిమరీ హెల్త్ సెంటర్స్ గాని, ప్రభుత్వ ఆసుపత్రులు గాని, కలిపి మొత్తం రాష్ట్రంలో డాక్టర్ల పోస్టులు, డెంటల్ సర్జెన్స్ గాని, యింకొకరైనా కానివ్వండి, మొత్తం డాక్టర్ల పోస్టులు ఎన్ని ఖాళీలున్నాయి ?

డా. పి. సుబ్బయ్య :— ప్రస్తుతం ఈ మధ్యనే ఎనౌన్స్ చేసిన ఖాళీలను దృష్టిలో పెట్టుకొని అడ్వర్ టైజ్ మెంట్ చేయడం జరిగింది. 850 ఖాళీలని మొన్న ప్రకటించడం జరిగింది. కానీ రిక్రూట్ మెంట్ చేసే లోపల ఇంకా 40-50 పోస్టులు ఎక్కువ కావచ్చు.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఇపుడు జరుగుతున్నది ఏమిటంటే 850 పోస్టులని మంత్రిగారు కరెక్టుగానే చెప్పారు. ఇంకా 50 పోస్టులు రావచ్చని కూడా అన్నారు. ప్రభుత్వము సెలెక్టు చేసిన తరువాత యాక్చువల్ గా 50 శాతం కూడా వచ్చి జాయిన్ కావడం లేదు. కనుక 400 పోస్టులుంటే 800 మందిని సెలెక్టు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

డా. పి. సుబ్బయ్య :— ఆ రకంగానే తయారు చేయడం జరుగుచున్నది. మెరిట్ లిస్టు ప్రకారం ఆ 800 లే కాదు, వచ్చిన అభ్యర్థులనంతా మెరిట్ ప్రియారిటీ లిస్టు తయారు చేయడం జరుగుతుంది. ఒక వేళ ఆర్డర్సు ఇస్తే చేరకపోతే ఒక నెల టైం ఇచ్చి చూచి, నెక్స్ట ప్రయారిటీలో వున్న వారికి ఆర్డర్సు యివ్వటం కూడా జరుగుచున్నది.

గ్రాంట్ల కొరకు అభ్యర్థన:
(ఆమోదింపబడినది).

గౌరవ సభ్యుడు :— మండల్ హెడ్ క్వార్టర్సులో వున్న పి. హెచ్. సి.ని 30 పడకల ఆసుపత్రిగా చేయడానికి ప్రభుత్వము పరిశీలన చేస్తుందా ? గ్రామ స్థాయిలో ఆ 12 పడకల ఆసుపత్రిని చేయడానికి అవకాశముందా ? వుంటే ఆ ఏర్పాటు చేస్తారా ? నియోజక వర్గ స్థాయిలో ఎక్కడయినా 2—3 మండలాలున్న చోట కనీసం ఒక మండల్ హెడ్ క్వార్టర్సులోనైనా పి. హెచ్. సి.కి 30 పడకలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము పరిశీలన చేస్తుందా ?

డా. పి. సుబ్బయ్య :— ఆల్ మోస్ట్ ఆల్ నియోజక వర్గ హెడ్ క్వార్టర్సులో 30 పడకల ఆసుపత్రులున్నాయి. మిగతా పి. హెచ్. సి. 10 పడకల విషయం ప్రభుత్వము పరిశీలన చేసి, ప్రభుత్వ ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని పరిశీలన చేసి, చర్యలు తీసుకొంటాము.

శ్రీ ఎం. బాగారెడ్డి :— జానీ గారు ఒక సలహా యిచ్చారు. ఎపాయింట్ మెంట్స్ చేస్తున్నారు, బాగానేవుంది. పి. హెచ్. సి. లో ఇంటీరియర్ ప్లేసెస్ కు డాక్టర్లు వచ్చి వుండాలంటే ఎక్కువ మంది రావడం లేదు. ప్రభుత్వము ఇన్సెంటివ్ ఇవ్వనిదే ఎవరూ రారు. సిటీలో అయినట్లయితే అన్ని సౌకర్యాలుంటాయి. పిల్లలకు విద్య సౌకర్యం కూడా వుంటుంది. ఏ సౌకర్యం లేకుండా గ్రామాల్లో వుండాలంటే ఎవరూ పోరు. వాళ్ళకు శాలరీ కాకుండా, ఫయినాన్సియల్ రెమ్యునరేషన్ ప్రొవయిడ్ చేస్తే డాక్టర్లు వచ్చేటందుకు వీలుంటుంది. అది ప్రభుత్వ దృష్టిలో వుందా ?

డా. పి. సుబ్బయ్య :— మనమందరం గ్రామ ప్రజలకు సేవ చేయాలని అంటున్నాము. డాక్టర్లు కూడా సొసైటీలో భాగము. ఈ సొసైటీ నుండి వచ్చిన ప్రాడక్ట్సే కాబట్టి, ఈ వ్యవస్థలో మార్పు కలిగేలా ప్రవర్తించి, గామ ప్రజలకు సేవ చేసే భావన వారిలో కలగాలి. ఆ రకంగా మనమందరం కూడా చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాను. ఎలవెన్స్ విషయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వున్న వారికి నాన్ ప్రాక్టీస్ ఎలవెన్స్ యిస్తున్నాము. గృహ వసతి లేనివారికి హౌస్ రెంట్ ఇస్తున్నాము. ఉద్యోగము యిచ్చేముందు రూరల్ సర్వీసు కంపల్సరిగా చేయాలని నిబంధన పెట్టినాము. దానికి కట్టుబడిన వారే ఉద్యోగములో చేరుతున్నారు. కాబట్టి సొసైటీకి సేవ చేసే బాధ్యత వారికి కూడా వుంది. ఈ దృష్టితోనే ఆలోచన చేసి అందరూ ప్రజలకు సేవ చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి :— కర్నూలు జనరల్ ఆసుపత్రిలో 1000 పడకల వరకు వసతి ఏర్పాటు చేస్తామని గత సమావేశంలో ఎస్యూరెన్స్ ఇచ్చారు మంత్రిగారు. ఆ ఎస్యూరెన్స్ను ఆనర్ చేస్తారా ?

డా. పి. సుబ్బయ్య :— ఈ సభలోనే ఎస్యూరెన్స్ యిచ్చారని అంటున్నారు, దానిని పరిశీలన చేసి, ఎంత వరకు చేయగలమో — వీలవుతుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వుంటుందని తమద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రామయ్య:— నేను రెండు విషయాలు ప్రస్తావించాను. రూరల్ డిస్పెన్సరీస్‌లో 40-50 మంది ఏ క్లాస్ మెడికల్ ప్రాక్టీషనర్స్ కన్‌సాలిడేటెడ్ శాలరీస్ మీద పనిచేస్తున్నారు. వారు మెడికల్ ఆఫీసర్సుగా పోస్టు చేయమని అడుగుతున్నారు. హైకోర్టు ఒక తీర్పు యిచ్చింది. దానిని గురించి ఏమి చెబుతారు? ఆయుర్వేద, యునానీ, హోమియోపతి డాక్టర్లున్నారు. వారిని డైరెక్టుగా నియమించాలని అడుగుతున్నారు. గతములో మినిష్టరుగారు ఎస్యూరెన్స్ యిచ్చారు ఈ హౌస్‌లోనే.

డా. పి. సుబ్బయ్య:— డెయిలీ ఆనరోరియం డాక్టర్ల విషయంలో ఇదివరకే రెండుసార్లు చర్చకు రావడం జరిగింది. హైకోర్టులో వారి అభ్యర్థనను కొట్టి వేయడం జరిగింది. కానీ సుప్రీంకోర్టులో...

శ్రీ పి. రామయ్య:— అది వేరు:

డా. పి. సుబ్బయ్య:— సుప్రీం కోర్టులో కేసు పెండింగులో వుంది. రేపు భర్తీ చేయబోయే పోస్టులకు వారు కూడా అభ్యర్థులుగా అప్లయి చేయడం జరుగుతుంది. హైకోర్టు కూడా మా సలహాలనే, పర్మనెంట్ డాక్టర్లను ఎపాయింట్ చేసేవరకు, వీళ్ళనే కంటిన్యూ చేయాలని చెప్పింది. ఆయుర్వేద విషయంలో ఇదివరకే చెప్పాను. భర్తీ చేయాలని సర్వీసు కమీషన్‌కు వ్రాయడం జరిగింది. త్వరలో భర్తీ చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. నాగారెడ్డి:— ఆయుర్వేద డాక్టర్లు కన్‌సాలిడేటెడ్ పే పైననే పనిచేస్తున్నారు. చాలా సంవత్సరాల నుండి ప్రమోషనుగాని, జీతం పెరగడం గాని లేదు వారి పరిస్థితి ఏమిటి? అని గౌరవ సభ్యుల యొక్క విజ్ఞాపన.

డా. పి. సుబ్బయ్య;— ఈ విషయంలో రూలాఫ్ రిజర్వేషన్ విషయం వస్తే చట్టపరంగా కొన్ని ఇబ్బందులుంటాయి. ఫస్టు కమ్ ఫస్టు ప్రయారిటీ బేసిస్‌లో కన్‌సాలిడేటెడ్ పే పైన తీసుకోవడం జరిగింది. వారినందరిని ఈరోజు రెగ్యులరైజ్ చేస్తే, రాజ్యాంగపరంగా వివిధ జాతులకు రావలసిన రిజర్వేషన్ అమలుచేయలేము. ఇలాంటి ఇబ్బందులున్నాయి కాబట్టి ఫ్రెష్ ఎపాయింమెంట్ చేసుకోవలెనని ప్రభుత్వము నిర్ణయం తీసుకొన్నది.

శ్రీ పి. రామయ్య :— రూరల్ డిస్పెన్సరీస్‌లో ఎ. క్లాస్ మెడికల్ ప్రాక్టీషనర్స్ కన్‌సాలిడేటెడ్ పైన వున్నారు. వారు మెడికల్ ఆఫీసర్లుగా నియమించమని కోరుతున్నారు. వారు దానిపై హైకోర్టుకు వెళ్ళారు. హైకోర్టు తీర్పు యిచ్చింది. ఆ తీర్పును మంత్రిగారికి, సెక్రటేరియట్‌కు పంపారు. వారు దాన్ని అధ్యయనం చేస్తే తెలుస్తుంది.

డా. పి. సుబ్బయ్య:— సభ్యులు చెప్పినట్లుగా దాన్ని పూర్తిగా అధ్యయనం చేసి తగు చర్యలు తీసుకోబడునని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:— నల్గొండ పట్టణ సమీపంలో లెప్రసీ హెల్తు సెంటర్ వుంది. అది కేంద్రప్రభుత్వము సంపూర్ణంగా వినియోగం చేస్తున్నది. రాష్ట్రప్రభుత్వము దాన్ని 1974 లో రికగ్నయిజ్ చేసింది. అందులో కొంత మంది 80-90 సిబ్బందిని నిర్దాక్షిణ్యంగా వెళ్ళగొట్టారు. మనకు ఎలాంటి ఖర్చు లేకుండా, నూతన భవనాలు కట్టించారు. అన్ని పరికరాలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వము వాళ్ళను ఎబ్‌జార్బ్ చేస్తారా? రెండవది, నా యొక్క నియోజక వర్గంలో, నర్సాపూర్ నియోజక వర్గంలో 170 పరిశ్రమలు వచ్చినాయి. సుమారు 15, 20 వేల మంది పనిచేస్తున్నారు. బొంతపల్లి, గుమ్మడిదల మధ్యలో 15 ఎకరాలు ఉచితముగా ఇ. ఎస్. ఐ. హాస్పటలుకి భూమి ఇస్తామని వ్రాసి ఇచ్చాము. కాబట్టి హాస్పిటలు ఓపెన్ చేసేందుకు, తరువాత పెటాన్ పల్లెలో ఏడవ పంచవర్ష ప్రణాళికలో ఇన్‌క్లూడు అయి ఉంది; సెంటర్ ఓపెన్ చేసేందుకు. కాబట్టి ఈ రెండు స్థలాలు రాష్ట్ర ప్రభుత్వం మూడు నాలుగు లక్షలు ఖర్చు చేసినట్లయితే కేంద్ర ప్రభుత్వం 25 లక్షలు ఇచ్చే అవకాశం ఉంది; కాబట్టి ఈ రెండు స్కీమ్సు ఇ.ఎస్.ఐ. హాస్పిటలు, సబ్ సెంటర్ ఓపెన్ చేయడానికి మంత్రి గారు అంగీకరిస్తారా? రా. 8-00 గం.

డా. పి. సుబ్బయ్య:— అధ్యక్షా, నల్గొండలో లెప్రసీ వాలంటరీ ఆర్గనైజేషన్ ద్వారా నడుస్తున్న హాస్పిటలు 31-12-1988 న క్లోజు చేయడం జరిగింది. ఇప్పుడు మన ప్రభుత్వం ఇక్కడ ఒక లెప్రసీ కంట్రోలు యూనిట్‌ని ప్రారంభించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మరి ఎంప్లాయిమెంటు ఎబ్‌జార్బ్ చేసే విషయంలో రూల్సు పరిధిలో మరి వారిని ఎబ్‌జార్బ్ చేయాలనే నిర్ణయం కూడ ప్రభుత్వం తీసుకున్నది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:— అధ్యక్షా, మాకు క్లియరుగా చెప్పాలి. సుమార్గుగా 4 కోట్ల రూపాయలు చేసే 5 భవనాలు అక్కడ కట్టబడి ఉన్నాయి. పరికరాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ. ద్వారా రికగ్నైజు చేశారు; 1974 లో. ఇది మంచి సెంటరు; కుష్టు వ్యాధి నిర్మూలించే సెంటరు. దీనిని ఉపయోగించుకుంటే బాగుంటుంది. కాబట్టి ఏలాంటి ఆర్థిక భారము లేకుండా రాష్ట్రప్రభుత్వము జాప్యము చేయకుండా వెంటనే చేయడానికి పూనుకుంటుందా? అవసరమైతే చట్టములో మార్పు చేసి అయినా చేస్తారా?

డా. పి. సుబ్బయ్య: — అధ్యక్షా, ఇక్కడ లెప్రసీ క్లినిక్‌ను కంట్రోలు యూనిట్‌ను ప్రారంభించడానికి గవర్నమెంటు నిర్ణయం జరిగింది. ఎంప్లాయీస్‌ను ఎబ్‌జార్బు చేయడం, ఉద్యోగాలు పోగొట్టుకున్న వారి విషయం ఉంది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:— 80 మంది ఉద్యోగాలు తీసి వేశారు, వారిని మీరు ఎబ్‌జార్బు చేస్తారా?

డా. పి. సుబ్బయ్య :— మనకు ఉన్న రూల్సు పరిధిలో ఎలిజిబిలిటీ ఉన్న వారిని అందరిని ఎబ్‌జార్బు చేసుకుంటాము అని చెబుతున్నాను.

(ఇంటరప్షను)

శ్రీ బి. జనార్ధన్ :— అధ్యక్షా, గౌరవ సభ్యులు పెద్దలు విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లు నర్సపూర్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఒక ఇ. ఎస్. ఐ. హాస్పిటల్ పెట్టమని కోరినారు. వారి లెక్క ప్రకారం 20 వేల మంది కార్మికులు అక్కడ పని చేస్తున్నారు అని తెల్పినారు. కాని ఇ.ఎస్.ఐ. కార్పొరేషను సర్వే ప్రకారము 1800 మంది కార్మికులు మాత్రమే ఇ. ఎస్. ఐ. పరిధిలోనికి వచ్చేవారు ఉన్నారు. ఈ విషయం గౌరవ సభ్యులకు ఐ.ఎస్.ఐ. డైరెక్టర్ వ్రాత పూర్వకంగా తెల్పినారు. వారి సర్వే ప్రకారం హాస్పిటలు అక్కడ పెట్టడానికి వీలు లేదు. ఇ. ఎస్. ఐ. కార్పొరేషన్ నారమ్సు ప్రకారము వెయ్యి మంది కార్మికులకు నాలుగు పడకలు ఉండాలి. అనగా ఒక ఇ. ఎస్. ఐ. 50 పడకల హాస్పిటలుకి సుమారు 10 వేల నుండి 12 వేల మంది అర్హులైన కార్మికులు ఉండాలి, ప్రస్తుతానికి ఇస్నాపూరు ప్రాంతంలో ఇద్దరు డాక్టర్ల డిస్‌పెన్సరీ మంజూరు అయినది. అది కూడ అతి త్వరలో ప్రారంభం కాగలదు.

శ్రీ సి హెచ్. విఠల్‌రెడ్డి :— వారు దయచేసి కొంత అర్థము చేసుకోవాలి. ఇప్పుడు నేను చెబుతున్నది నర్సాపూర్‌ను గురించి.

శ్రీ బి. జనార్ధన్ :— బొంతపల్లి గాని, పాత ఘనాపూర్, సాబన్ పల్లి గాని మీరు చెప్పినారు. అక్కడ 20 వేల మంది కార్మికులు ఉన్నారని చెప్పారు. కాని ఇ. ఎస్. ఐ. సర్వే ప్రకారము ఆ పరిధిలోనికి వచ్చేవారు 1800 మంది కార్మికులు ఉన్నట్లు తేలింది. కాబట్టి అక్కడ హాస్పిటలు పెట్టడానికి వీలు పడదు.

శ్రీ యు. నారాయణరావు (మునుగోడు) :— వెనుక బడిన ప్రాంతాలలో హాస్పిటల్ బిల్డింగ్సు కట్టడానికి గ్రాంటు మంజూరు చేశారు గాని స్థలం ఎక్విజిషనుకి ప్రభుత్వం డబ్బు ఇవ్వదు అని చెబుతున్నారు కాబట్టి వెనుక బడిన ప్రాంతాలలో స్థలాలు ప్రయివేటుగా కొనే పరిస్థితి అక్కడ ఉన్నటువంటి ప్రజానీకానికి లేదు కాబట్టి లాండు ఎక్విజిషనుకి 50, 60 వేల రూపాయలు ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ? నా నియోజకవర్గంలో ఒరిస్సా సరిహద్దులో ఏరు దాటి వెళ్ల వలసినటువంటి కడుము గ్రామంలో ఒక డిస్‌పెన్సరీ కావాలి, మిలియాకట్ట మండలములో కడజాలలో ఒక హాస్పటల్ పెట్టమని కోటేశ్వరరావుగారు మంత్రిగా ఉన్నప్పటినుంచి అడగడం ఆయన దిగిపోవడం జరిగింది. ఈ మూడు విషయాలు దయచేసి చెబుతారా ?

డా. పి. సుబ్బయ్య :— సభ్యులు చెప్పిన రెండు విషయాలు కూడా ఆర్థిక పరమైన విషయాలు. వీటిని మన ఆర్థిక వనరులు దృష్టిలో పెట్టుకుని పరిశీలించి తగు నిర్ణయం తీసుకోబడుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. బాలకృష్ణారావు ( గన్నవరం ) :— ఎల్. డి. కంప్యూటర్సుగా రాష్ట్రములో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో దాదాపు 400 మంది ఉన్నారు. వారిని ఫార్మసిస్టులుగా ఏబ్జార్బు చేసుకోవడం జరిగింది. కాని వారిని చాల నెగ్లెక్టు చేయడం జరుగుతూ ఉంది. వీరికి కూడా వారితోబాటు వేతనం చెల్లించడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

డా పి. సుబ్బయ:—పరిశీలిస్తాము.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి):— ఈ రాష్ట్రంలో ఈవేళ ఉన్నటువంటి మెడికల్ కాలేజీలు కాకుండా కొత్తగా మెడికల్ కాలేజీలు ఏమైనా స్థాపించే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉందా ? అనంతపూరులో సత్యసాయిబాబా గారు 50 ఎకరాల స్థలాన్ని సేకరించి ఒక మెడికల్ కాలేజి నిర్మించి ప్రభుత్వానికి ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నట్టుగా తెలిసింది. ఆ ప్రతిపాదన ఏదైనా మీ దగ్గరకు వచ్చిందా ? దాని కోసం సాయిబాబాగారి దగ్గరికి పంపించి నెగోషియేషన్సు చేస్తారా ?

డా. పి. సుబ్బయ్య:— అనంతపురం జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు రాత్రి
చేయడం విషయంలో నేను తరువాత తెలియజేస్తాను. 8.10 గం.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:—అనంతపురం జిల్లాలో సత్య సాయిబాబా గారు యీ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడానికి గాను 50 ఎకరాలు భూమిని సేకరించి డొనేట్ చేయడానికి అంగీకరించారు. అందువల్ల అక్కడికి వైద్యశాఖా కార్యదర్శిగారిని పంపి దాని విషయంలో చర్చలు జరిపిస్తారా ?

డా. పి. సుబ్బయ్య:— సభ్యులు సూచించిన విషయం మీద తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker :—The cut motions No. 115 to 117 are before the House.

The question is :

To reduce the allotment of Rs. 288,06,04,000 for Medical and Health Services by Rs. 100/-

Insufficient supply of medicines in Government Hospitals.

To reduce the allotment of Rs. 288,06,04,000 for Medical and Health Services by Rs. 100/--

Negligent attitude of Doctors in Government Hospitals.

To reduce the allotment of Rs. 288,06,04,000 for Medical and Health Services by Rs. 100/-

Non-posting of Doctors in Primary Health Centres.

To reduce the allotment of Rs. 288,06,04,000 for Medical and Health Services by Rs. 100/-

మెదక్ జిల్లాలోని వెల్దుర్తి మండల కేంద్రములో పి.హెచ్.సి. స్టాఫు క్వార్టర్ల నిర్మాణము నిధులు లేక అసంపూర్తిగా నిలచిపోయినను నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 288,06,04,000 for Medical and Health Services by Rs. 100/-

మెదక్ జిల్లాలోని వెల్దుర్తిలో పి.హెచ్.సి.లో డాక్టరును నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 288,06,04,000 for Medical and Health Services by Rs. 100/—

శ్రీశైలం Pond లో Mobile Hospital Launch నడపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 288,06,04,000 for Medical and Health Services by Rs. 100/-

సికిందారాబాద్‌లోని గాంధి ఆసుపత్రిని ముషీరాబాదు జైలులోనికి మార్చుటకై నిర్ణయించడం జరిగినప్పటికి యింతవరకు గాంధీఆసుపత్రిని ప్రభుత్వము కట్టనందుకు భవన నిర్మాణమును చేపట్టనందుకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 288,06,04,000 for Medical and Health Services by Rs. 100/—

For reserving 10-formulations to A.P.D.P.L. Company, which is a non-startor, eventhough it is not functioning.

To reduce the allotment of Rs. 288,06,04,000 for Medical and Health Services by Rs. 100/-

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం మండలంలో హెడ్ క్వార్టర్సులో వున్న ఎల్.ఎఫ్. హాస్పటల్‌ను అప్‌గ్రేడ్ చేయుటకు బదులుగా హెల్తు సెంటరుగా మార్చినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 288,06,04,000 for Medical and Health Services by Rs. 100/-

నెల్లూరులో ప్రభుత్వ హెడ్ క్వార్టర్సు హాస్పెటలు అవసరమైన ప్రాణ సంరక్షణ మందులు తగినంతగా సరఫరా చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 288,06,04,000 for Medical and Health Services by Rs. 100/-

గ్రాంట్లకొరకు అభ్యర్థన:
(ఆమోదింపబడినవి).

క్రొత్తగా ప్రారంభించిన మండల హెల్తు సెంటర్సులో అవసరమైన డాక్టర్లను నియమించుటలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా

To reduce the allotment of Rs. 288,06,04,000 for Medical and Health Services by Rs. 100/-

నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం మండలంలో 1918 నుండి వున్న ఎల్.ఎఫ్. హాస్పిటల్ లో పడకల సంఖ్యను 30 పెంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 288,06,04,000 for Medical and Health Services by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం బూరుగుపల్లి గ్రామంలో సామిల్లు పెట్టుకొనుటకు ప్రభుత్వ రూల్సుకు విరుద్ధంగా హెల్త్ అప్రూవల్ ఇచ్చి ప్రజలను ఇబ్బందికి గురిచేయుచున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 288,06,04,000 for Medical and Health Services by Rs. 100/-

కోనకల్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో గత నాలుగయిదు మాసములుగా డాక్టరు లేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 288,06,04,000/— for Medical and Health Services by Rs. 100/-

మధిర మండల కేంద్రము (గతంలో తాలూకా కేంద్ర ఆసుపత్రి) లో నున్న ఆసుపత్రి, మురికి కూపంగా తయారు కావడము, బెడ్ షీట్లు లేకపోవడము, 30 సంవత్సరాలుగా ఉన్న సిబ్బంది ఒకే చోట ఉంటున్నందున అవినీతి పనులకు ఆలవాలమైనందునకు నిరసనగా

To reduce the allotment of Rs. 288,06,04,000 for Medical and Health Services by Rs. 100/—

ఎరువులపాలెం మండలములో బనిగెల్లపాడు ముప్పయ్యి పడకల ఆసుపత్రిలో నిర్మాణము పూర్తయి మూడు సంవత్సరాలు గడిచినా డాక్టర్లను నియమించి దాన్ని ప్రారంభించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 288,06,04,000— for Medical and Health Services by Rs. 100/-

ఖమ్మం జిల్లాలో అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, డాక్టర్లను నియమించనందుకూ, మరియు 2, 3 సంవత్సరాలుగా రోజు వేతనంపై పని చేస్తున్న డాక్టర్లను, రెగ్యులర్ డాక్టర్లుగా నియమించనందుకు నిరసనగా

To raduce the allotment of Rs. 288,06,04,000— for Medical and Health Services by Rs. 100/—

నియోజక వర్గంలోని అన్ని మండల ఆసుపత్రుల అడ్వయిజరీ కమిటీలు ఫంతును చేయించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 288,06,04,000— for Medical and Health Services by Rs. 100/—

ఖమ్మం జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటలుకు శాసన సభ్యులతో అడ్వయిజరీ కమిటీని నియమించి ఫంతును చేయిస్తామని ప్రభుత్వము చేసిన వాగ్దానమును అమలు పరచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 288,06,04,000- for Medical and Health Services by Rs. 100/

కార్వాన్ నియోజక వర్గములోని ప్రభుత్వ గోల్కొండ ఆసుపత్రిలో ఆధునిక సదుపాయాలను యింతవరకు ఏర్పాట్లు చేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 288,06,04,000 /- for Medical and Health Services by Rs. 100/-

హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్, గాంధీ హాస్పిటల్‌లోని మార్చురీలను అన్ని పరికరాలలో ఎయిర్ కండిషన్లు ద్వారా ఇంతవరకు ఏర్పాటు చేయనందుకు నిరసన తెలుపుతున్నాము.

To reduce the allotment of Rs. 288,06,04,000/- for Medical and Health Services by Rs. 100/-

Failure to construct thirty bedded Hospital in time at Kollapur and delay in starting thirty bedded Hospital.

To reduce the allotment of Rs. 288,06,04,000/- for Medical and Health Services by Rs. 100/-

Mandal level Health Centres are working without staff, without medicines.

To reduce the allotment of Rs. 288,06,04,000/- for Medical and Health Services by Rs. 100/-

ప్రభుత్వం ప్రకటించినట్లుగా ఆస్పత్రి సలహా సంఘాలు ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 288,06,04,000/— for Medical and Health Services by Rs. 100/-

వరంగల్లు జిల్లా మంగపేట మండలంలోని కమలాపురం రేయాను ఫ్యాక్టరీ నుండి వస్తున్న కాలుష్యాన్ని తొలగించలేక పోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 288,06,04,000/ for Medical and Health Services by Rs. 100/-

5వేల జనాభా కలిగివున్న వరంగల్లు జిల్లా జనగామ పట్టణ ప్రభుత్వ హాస్పిటలులో లేడి డాక్టరు నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 288,06,04,000/– for Medical and Health Services by Rs. 100/—

మండలాలలో ప్రారంభం చేయబడిన పి.హెచ్.సి. సబ్ సెంటర్లలో డాక్టర్లు, మందులు సరిగా లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 288,06,04,000/– for Medical and Health Services by Rs. 100/-

శాసన సభ్యుల క్వార్టర్లలో కల హాస్పిటల్‌లో సరిగా మందులు లేక పోవడం, హాస్పిటల్ మందులకు బిల్లులు యివ్వనందున, మందుల షాప్ అధికారులు నోటీసులు పంపడమునకు నిరసనగా.

To reduce the allotment of Rs. 288,06,04,000/– for Medical and Health Services by Rs. 100/-

చిగురు మామిడి మండలం, బొమ్మనపల్లి గ్రామంలో మహిళాభ్యుదయం క్రింద ప్రసూతి కేంద్రం యివ్వమని, బిల్డింగ్ ఫ్రీగా యివ్వటానికి ఆ గ్రామం ముందుకు వచ్చినా, ససేమిరా అంటూ ప్రసూతి కేంద్రం మంజూరి యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 288,06,04,000/– for Medical and Health Services by Rs. 100/–

వాజెడు, వెంకటాపురం, చింతూరు, చేర్ల ఈ గ్రామములయందు హాస్పిటల్స్ ఉన్నను వైద్యులు లేనందువలన నిరసనగా.

To reduce the allotment of Rs. 288,06,04,000/- for Medical and Health Services by Rs. 100/-

భద్రాచలం నియోజక వర్గములోని దుమ్ముగూడెం మండల పరిధిలోని యారాయి గూడెం పంచాయతీయందు పి.హెచ్.సి. సాంక్షన్ అయినది. కాని అక్కడ పెట్టకుండా "అర్లగూడెం" యందు పెట్టి, యారాయిగూడెం యందు పెట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 288,06,04,000/– for Medical and Health Services by Rs. 100/-

ప్రభుత్వ హాస్పిటల్సులో మందులు, వైద్య పరికరాలు సమకూర్చుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 288,06,04,000/- for Medical and Health Services by Rs. 100/-

అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను డాక్టర్ల పోస్టులు పూర్తి చేయనందుకు నిరసనగా.

(Pause)

The cut motions were negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 288,06,04,000 under Demand No. XX—Medical and Health Services."

(Pause)

The motion was adopted and the Demand was voted.

Mr. Deputy Speaker :—The House is adjourned to meet again at 8-30 a.m. tomorrow.

(The House then adjourned at 8-12 p.m. till 8-30 a.m. on Friday, the 10th March 1989.)

—:o:—